మీ అభిమాన పత్రిక
ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని
క్రొత్త మార్పులు గమనించారా ?
మీ కుటుంబంలో ప్రతిఒక్కరు
చదువదగిన కథలు
విశేషాలు, సమాచారాలు చాలా ఉన్నాయి!!
తప్పకుండా వెంటనే చదవండి.

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 194

తిరుపతివారి
పేరెంబు బిలాస్ చికోరి యిండస్ట్రీస్ వారి
రోజ్‌బ్రాండ్
చికోరి
బిల్లప్పుడు వాడండి.
అంత్రవరోగ నివారిణి మాత్రలు
మురుగన్ కంపెనీ లిమిటెడ్
జనరల్ మర్చంట్స్, మదురై-1.

సోమవారం 19-10-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

ఇటీవలి వరదలవల్ల రాష్ట్రంలో రు 50 కోట్ల నష్టం

అధికారిక అంచనా: పరిస్థితిపై చర్చకు నేడే రాజధానిలో కలెక్టర్ల సమావేశం

కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి మండలాలలో జరిగిన భీభత్సం: రెవెన్యూమంత్రి రామచంద్రారెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 18 :

ఇటీవల సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన వరదలవల్ల రాష్ట్రంలో మొత్తములో దాదాపు రు 40 లేక రు 50 కోట్ల నష్టము కలిగిందని అధికార యుతముగా తెలుస్తోంది. ఒక్క పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో సంభవించిన నష్టమే రు 25 కోట్ల మేరకు వున్నదని కూడా అంచనా వేయబడింది.

నేడు ఇక్కడ ప్రారంభముకానున్న జిల్లా కలెక్టర్ల సమావేశములో వరదల ఫలితముగా మిగిలిన జిల్లాల్లో జరిగిన నష్టాన్నిగూర్చి అటూ జిల్లా కలెక్టర్లు నివేదికలు సమర్పిస్తారు. రక్షణ, శాశ్వత సహాయ కార్యక్రమాలకి సంబంధించిన మార్గదర్శకాలుగూడా జిల్లా కలెక్టరు ఈ సమావేశములో చేస్తారు.

ఇంతవరకు కొన్ని జిల్లాలనుండి మాత్రమే జిల్లా కలెక్టర్ల నివేదికలు—వరద భీభత్యాన్ని గురించి శాస్త్రి ప్రభుత్వానికి చేరాయి. రేపటి సమావేశములో మొత్తము 20 జిల్లాలకు సంబంధించిన వరద నష్టము గురించిన నివేదికలు ఇవ్వబడతాయి.

శాస్త్రి రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు తమ నివాసములో పత్రికా విలేకరుల సమావేశములో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ల నివేదికలను చర్చించనిమిత్తం ప్రభుత్వము భవిష్యత్ కార్యక్రమం నియమించి నిర్ణయాలు చేస్తుందన్నారు. మొన్న వచ్చిన వరదలు మున్నెన్నడు కనీ వినీ ఎఱుగని రీతిలో మహోగ్రతముగా వచ్చాయనీ, అపారమైన నష్టము వాటిల్లినదనీ అన్నారు. అన్ని జిల్లాలనుండి పూర్తి నివేదికలు వచ్చిన మీమ్మటగాని కచ్చితముగా నష్టము ఇంతఅని నిర్ణయించడము సాధ్యముగాదని ఆయన అన్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాల్లో పర్యటించి ఇటీవలే రాజధానికి తిరిగివచ్చారు. కొల్లేరు సరస్సు ప్రాంతములో నీట మునిగివున్న ఇరవై కొల్లేటి గ్రామాలన్నింటినీ తాము సందర్శించామని మంత్రి అన్నారు. ఈ పర్యటనలో తమతో పాటు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ వై. శివరావు (ప్రసాద్ జిల్లాకలెక్టర్లు, జిల్లా పరిషత్ అధ్యక్షులు మొదలైనవారు వున్నారని ఆయన అన్నారు.

పశ్చిమగోదావరి జిల్లాకలెక్టరు పంపినవివేదికను అనుసరించి, ఆజిల్లాలో వరదలవల్ల 39 గ్రామాలు దెబ్బతిన్నాయనీ, ఒకటిన్నర లక్షల యకరాలలో పంట బాగా నష్టమైనదనీ శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

ఇతర నష్టాలవివరాలు : పంట నష్టము రు 2 కోట్లు, రోడ్లకు కలిగిన నష్టము రు 31 లక్షలు, కాలువలకు కలిగిన నష్టము రు 19 లక్షలు. నీటిపారుదలవనరులకు కలిగిన నష్టము రు 14 లక్షలు, హైవేస్ రోడ్లకు ఇతరరోడ్లకు కలిగిననష్టము రు 55 లక్షలు (మొత్తము అన్నిరోడ్లకు కలిగిననష్టము రు 86 లక్షలు.)

రెవిన్యూమంత్రి మాట్లాడుతూ ఏలూరు పట్టణములో స్టేటుబ్యాంకు కార్యాలయంలో దాదాపు రు 17 లక్షల కరెన్సీనోట్లు తడిసి పుర్దా అయినవని వెల్లడించారు. తమ్మిలేరు కట్టలు తెగిపోవడంవల్ల ఏలూరు పట్టణానికి చాలా నష్టము సంభవించినదని, భవిష్యత్‌లో ఈ పట్టణానికి ఇల్లాంటివరద ముంపురాకుండా ఆరిస్టేటుందుకు తమ్మిలేరుకు కట్టలు నిర్మించడానికి రు 7.5 లక్షలు ఖర్చు అయ్యేపథకము ఒకటి తయారుచేయబడిందని అన్నారు.

కొల్లేరు సరస్సులోని ఇరవై గ్రామాలు పూర్తిగా మునిగిపోయాయనీ, ఈ గ్రామాల ప్రజలందరినీ సురక్షితప్రాంతాలకు తరలించడము జరిగిందనీ, ఇప్పటికికూడా ప్రభుత్వ ఖర్చుతో వారందరికీ తిండి నడుపబడుతున్నాయనీ శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు. తాము నాలుగురోజులక్రిందట ఆనీడు గ్రామాన్ని దర్శించినప్పుడు అక్కడ ఇప్పటికీ మోకాలిలోతునీరు నిలిచివుందనీ, నీరు పూర్తిగా తీయాలంటే మరొక 15 రోజులు [illegible] తుందనీ ఆయన అన్నారు.

[illegible] డవనంట అనంతరము కొల్లేరు సరస్సు [illegible] పూర్తిగా వర్షే చేయించాలని [illegible] నిశ్చయించిందనీ ఇందుకోసము [illegible] ప్రజలందరికీకూడా మంజూరుచేశామనీ [illegible] అన్నారు.

[illegible] లో స్థానిక ప్రముఖులు [illegible] పేరును పెడల్పు చేయా[illegible] వారుగా నిర్మించాల [illegible] అన్నారు. ఈ వరద [illegible] లు చనిపోయారని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

కృష్ణాజిల్లాకు సంబంధించిన వరద నష్టాన్ని గురించి ప్రస్తావించుతూ, ఆ జిల్లా కలెక్టరు నివేదికను అనుసరించి మొత్తము 479 గ్రామాలు వరదలవల్ల బాగా నష్టపడ్డాయనీ, రెండు లక్షల యకరాలలో పంట దెబ్బతిన్నదనీ, ఇరవైవేల ఇళ్లు పడిపోవడము జరిగిందనీ 26 రోడ్లు దెబ్బతిన్నాయనీ 250 చెరువులు, 15 ఇరిగేషన్ కాలవలు గండిపడ్డాయనీ అన్నారు. ఈ ఒక జిల్లాలోనే నష్టము రు 10 కోట్లవరకు వుంటుందని అంచనా.

మాగాణిభూమి 62 వేల యకరాలలో పంట పూర్తిగా నష్టమైనదనీ, మరొక 68 వేల యకరాల మాగాణిభూమిలో కొంత వరకు దెబ్బతిన్నదనీ, మెట్టకు సంబంధించిన 28 వేల యకరాలలో పూర్తిగాను, 22 వేల యకరాలలో కొంతవరకు పంట నష్టమైనదనీ అయన అన్నారు. 130 పశువులు వరదలో కొటుకొనిపోయాయి. 20 ప్రభుత్వభవనాలు దెబ్బతిన్నాయి. 26 రోడ్లు చెడిపోయినాయి. ఈ రోడ్ల మరమ్మతులకి రు 28 లక్షలు కావలిసివున్నదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు. నష్టపోగా మిగిలిన పంటను సంరక్షించుకోవడానికి వెంటనే 'రింగ్‌బండ్'లు వేయాలని తాము అదేశాలు ఇచ్చామనీ ఇప్పటికిప్పుడే నగదు ప్రాంతానికి రింగ్‌బండ్‌లు చేయడము జరిగిందనీ మంత్రి అన్నారు.

గుంటూరుజిల్లా విషయమై ప్రస్తావిచుతూ మంత్రి ఇలా అన్నారు:—"ఆ జిల్లాలో ఒకటిన్నర లక్షల యకరాల్లో పంట నష్టము అయింది. 14 వేల ఇళ్లు పడిపోయాయి. మొత్తము నష్టము రు 5 కోట్లకుపైచే వుండవచ్చును.

నష్టం వివరాలను చెబుతూ గుంటూరు జిల్లాలో లక్ష యకరాల మాగాణిభూమి, 50 వేల యకరాలమెట్ట, రెండువేల యకరాల తోటలు, ఈ వరదలవల్ల నష్టపడ్డాయని మంత్రి అన్నారు. 26 పి. డబ్ల్యు. డి. చెరువులు తెగిపోయాయి. అన్ని విద్యా మురుగు కాలవలు తెగినవి. నీట అన్నింటి మరమ్మతులకే రు 10 లక్షలు కావలసి వుంటుంది. 46,500 యకరాలలో కొంతవరకు పంట నష్టమైనదనీ, మూడువేల యకరాలలో ఇసుక మేటలు వేశాయని కలెక్టరు వివేదిక తెలుపుతున్నదని రెవిన్యూమంత్రి అన్నారు. ఈ ఇసుక మేటలు తీసివేయడానికి రు 5 లక్షలు ఖర్చు అవుతుందని అయన అన్నారు. హైవేస్ రోడ్లు మరమ్మతులకు రు 9 లక్షలు కావాలనికూడా అయన చెప్పారు.

ఈ వరదలలో గుంటూరుజిల్లాలో 5120 పశువులు మరణించాయనీ, పి "ఖరీదు దాదాపు రు 2 లక్షలు వుంటుందని అన్నారు.

మాచర్లలో 38 మంది, దాచేపల్లిలో 21 మంది, బాపట్ల తాలూకాలో మరో ఇద్దరు మొత్తము 65 మంది ఈ వరదలలో మరణించారని రెవిన్యూమంత్రి అన్నారు.

మిగత జిల్లాల్లో వివేదికలు వచ్చిన తరువాత కాని మొత్తము రాష్ట్రంలో జరిగిన నష్టాన్ని గూర్చి ఒక ఖచ్చితమైన అంచనా వేసుకోవడము సాధ్యముగాదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

ఈ మహావిపత్తుకు గురి అయిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రము తగు రీతిలో సహాయం చేస్తుందని ఈ విషయమై ముఖ్యమంత్రి స్వయంగా ప్రధానమంత్రితో మాట్లాడివున్నారని రెవిన్యూమంత్రి అన్నారు.

సింహళంలో రైలు ప్రమాదం

కొలంబో, అక్టోబరు 17 : కొలంబో వస్తున్న తలైమన్నార్ ఎక్స్‌ప్రెస్ ఈ ఉదయం కొలంబోకు 30 మైళ్లలో అంచెవుస్సా మరో మా స్టేషన్లమధ్య పట్టాలు తప్పినందున 21 మంది ప్రయాణీకులు చనిపోయారు. 180 మంది గాయపడ్డారు వీరిలో 55 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి. బండి ఎందుకు పట్టాలుతప్పిందీ తెలియలేదు.

విల్సన్ మంత్రులు

ఆర్థిక పరిస్థితిపై చర్చ :

లండన్, అక్టోబర్ 17 : బ్రిటిష్‌ప్రధాని శ్రీ హెరాల్డ్‌విల్సన్ నేడు ముఖ్యులను అత్యవసరంగా సమావేశపరచి దేశ ఆర్థికపరిస్థితిని చర్చించారు.

మంత్రివర్గ విస్తరణాన్ని పూర్తిచేయకముందే శ్రీ విల్సన్ (48) ఈ రోజు జిల్లా చర్చలకు వినియోగించారు.

శ్రీ జార్జి బ్రౌన్, శ్రీ జేమ్స్‌కాల్లాఘాన్ ఆర్థికశాఖామంత్రి శ్రీ సర్జ్‌ప్రజేలతో సంప్రతింపులు జరిగినవి. శ్రీ జి వాణిజ్య మంత్రిగా నియమించగలరనుకొంటున్నారు.

13 సంవత్సరాలపిమ్మట ఏర్పడిన లేబర్ ప్రభుత్వంలో మొత్తం 23 మంది మంత్రులు వున్నారు. పూర్వపు కన్సర్వేటివ్ మంత్రివర్గ సంఖ్యకూడా ఇంతే. విల్సన్ మంత్రులు సగటు వయసు 57.

ముఖ్యశాఖల కేటాయింపు ఇలా జరిగింది:

కామన్‌వెల్త్ వ్యవహారాలశాఖ : శ్రీ అర్థర్ బాన్‌బీ.

పలుప్రాంత వ్యవహారాలశాఖ: శ్రీ అంథోనీ గ్రీన్‌వుడ్.

విదేశాభివృద్ధిశాఖ—శ్రీమతి బార్బరా కాజిల్ (మొత్తం మంత్రివర్గంలో మహిళ ఈమె ఒక్కతే).

వాణిజ్యశాఖ—శ్రీ డగ్లస్‌జే.

పెన్షన్లశాఖ అని కొత్తగా ఒకటి ఏర్పాటు చేయబడింది. శ్రీ ఫ్రాంక్ కజన్స్‌కు ఈశాఖ యివ్వబడింది.

హోంశాఖ: సర్ ఫ్రాంక్‌సోస్కిస్.

వ్యవసాయశాఖ: శ్రీ ఫ్రెడరిక్‌పియర్స్.

కార్మికశాఖ: శ్రీ రేగంబర్.

కామన్స్‌సభలో బిరిస్థానం పలితం వెల్లడయింది. కన్సర్వేటివ్‌సభ్యునికది దక్కింది. అంచేత కామన్స్‌సభలో లేబర్‌పార్టీ ప్రభుత్వానికి నాలుగంటే వాలుగుస్థానాల మెజారిటీ మాత్రమే వుంటుంది.

పార్టీల బలాబలాలు: లేబర్ 317, కన్సర్వేటివ్ 304, లిబరల్స్ 9.

ఈ ప్రభుత్వంలో "లార్డ్ ప్రెసిడెంట్ ఆఫ్ ది కౌన్సిల్" గా శ్రీ హెర్బర్ట్ బవుడెన్ (59) పని చేస్తారు. అంతేకాక ఈయన కామన్సు సభలో నాయకుడుగా గూడా వుంటారు.

'లార్డ్ ఛాన్సలర్'గా లార్డ్ గార్డినర్‌ను (64) శ్రీ విల్సన్ ఎంచుకున్నారు.

పార్టీ ప్రధాన వంచాలక్‌గా శ్రీ ఏడ్వర్డ్ షార్ట్ (52) పని చేస్తారు.

ఆర్గురు మంత్రుల ఓటమి

లండన్, అక్టోబరు 17 : బ్రిటిష్ ఎన్నికలలో సగం ఫలితాలు ప్రకటింపబడిన వేళకు ఆరు రు టోరీ మంత్రులు వోడిపోయిట్లు తేలింది. కార్మిక పక్ష ప్రముఖులలో శ్రీ ఫెన్నర్ బ్రాస్వే ఓడిపోయారు.

ఈ ఎన్నికలలో ఓడిపోయిన టోరీ మంత్రులలో శ్రీయుతులు రెజినాల్డ్ బెవిన్స్, ఆంథోనీ బార్బర్, జెఫ్రీ రిచర్డ్‌లు వున్నారు.

రష్యా-భారత్ ల స్నేహ బంధాలుకొనసాగుతాయి

ప్రధాని శ్రీ శాస్త్రికి సోవియట్ దౌత్యప్రతినిధి హామీ : మాస్కో పరిణామాలపై వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 17 :

సోవియట్ రాయబారి కార్యాలయం వ్యవహార్త శ్రీ ఎల్ కె. కోరోబిన్, ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని నేడు కలుసుకుని, సోవియట్ యూనియన్-భారతదేశాల మధ్య ప్రస్తుతం ఉన్న సన్నిహిత స్నేహపూర్వక సంబంధాలు ఇక ముందుకూడా కొనసాగుతాయని హామీ ఇచ్చారు.

సోవియట్ యూనియన్ నాయకత్వంలో వచ్చిన మార్పు మూలంగా, సోవియట్ ప్రభుత్వ విధానాలలో ఎలాంటి మార్పురాదని ఆయన ప్రధానమంత్రికి చెప్పారు.

శ్రీ క్రుశ్చేవ్ రాజీనామా మూలంగా సోవియట్ యూనియన్‌లో కలిగిన పరిణామాలను శ్రీ కోరోబిన్, శ్రీ శాస్త్రికి వివరించాలని తెలియవచ్చింది.

రష్యా కొత్త నాయకుల ప్రకటన

సి. పి. ఐ. హర్షం

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 20 వ, 22 వ మహాసభలు నిర్వహించిన విధానాన్నే ఇకముందు కూడా కొనసాగించటం జరుగుతుందని సోవియట్ యూనియన్ నూతన నాయకత్వం "ఖచ్చితంగా" ప్రకటించినందుకు భారత కమ్యూనిస్టుపార్టీ నేడు హర్షం వ్యక్తం చేసింది.

సోవియట్‌పార్టీ, ప్రభుత్వ నాయకత్వంలో వచ్చిన మార్పును ప్రస్తావించి, ఇది కేవలం సోవియట్ ప్రజలకు సోవియట్ కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన ఆంతరంగిక వ్యవహారమనీ, అయినప్పటికీ, "ప్రపంచ వ్యాప్తంగా" సోవియట్ యూనియన్ పట్ల ప్రజలకల "గౌరవాభిమానాలు" దృష్టిలో శ్రీ క్రుశ్చేవ్ రాజీనామా ఏ విధమైన శాంతి కాముకులైన ప్రజలు వ్యక్తం చేసున్న ఆందోళనను "పూర్తిగా అర్థం చేసుకోవచ్చు" నని సి. పి. ఐ. వివరించింది.

కైరాన్ కొడుకు లొంగుబాటు

అంబాలా, అక్టోబర్ 18 : పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కైరాన్ కుమారుడైన సురేందర్‌సింగ్ కైరాన్, నిన్న రాత్రి అంబాలా చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఇంటికివెళ్ళి అక్కడ లొంగిపోయారు.

సురేంద్రసింగ్ కైరాన్ పరారుడవి అక్టోబర్ 12 న మేజిస్ట్రేట్ ప్రకటించారు. కొన్ని వేరాల విషయంలో అతణ్ణి అరెస్టుచేయవలసి ఉంది.

ఇప్పుడు ఇతను లొంగిపోగానే, జామీను దరఖాస్తు దాఖలు చేశారు. కాని ప్రభుత్వం తరఫున ప్రాసిక్యూషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ దరఖాస్తుదారుని నేరస్థుడుగా ప్రకటించవద్దు జామీను ప్రసక్తి ఉండదని సబ్‌ఇన్‌స్పెక్టర్ వాదించారు.

సురేందర్‌సింగ్‌ను అక్టోబర్ 24 వరకూ నిర్బంధంలో ఉంచాల్సిందిగా మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

జామీను దరఖాస్తుపై విచారణ 19 న చండిగఢ్‌లో జరుగుతుందని మేజిస్ట్రేటు తెలిపారు. ఇంతకు పూర్వం సురేందర్‌సింగ్ అస్తి స్వాధీనపరుచుకోవలసిందిగా మేజిస్ట్రేట్ ఉత్తర్వు జారీచేసి ఉన్నారు.

రష్యాలో అధికారంకోసంఇంకా కుమ్ములాట సాగుతోందా?

క్రుశ్చేవ్ నిష్క్రమణలో చైనా ప్రమేయం ఉన్నట్టు వాషింగ్టన్‌లో ఊహాగానం

లండన్, అక్టోబరు 18: శ్రీ క్రుశ్చేవ్ నిష్క్రమణను గూర్చి వాషింగ్టన్‌లో అనేక అనధికార సిద్ధాంతాలు వినవస్తున్నట్టు అక్కడనుండి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి. ఒక సిద్ధాంతం శ్రీ క్రుశ్చేవ్‌ను తొలగించటానికి చాలావరకు చైనా కారణమనేది. మరొక సిద్ధాంతం ప్రకారం క్రెమ్లిన్‌లో ఇంకా అధికారానికి పోరాటం జరుగుతున్నదని, కొత్త వ్యక్తి అధికారానికివచ్చే అవకాశాన్ని తోసిపుచ్చి మూడ లేమని భావిస్తున్నారు.

సమీపభవిష్యత్తులో రష్యా విదేశాంగ విధానంలో ఎటువంటి మార్పులు రాకపోవచ్చునని అనుకుంటున్నారు. అయితే పెకింగ్, మాస్కో మధ్య నరికొత్త 'మాటలు' పడితే అవకాశం లేకపోలేదంటున్నారు.

శ్రీ క్రుశ్చేవ్ స్థానంలో మరొకరు వచ్చిన సంగతిని అనేకమంది రష్యన్లు వేటి ఉదయం మాత్రమేవిన్నారు: ఈవార్త బైటప్రపంచానికి తెలిసి అన్నటికి 12 గంటలు దాటింది. శ్రీ క్రుశ్చేవ్‌ను తొలగించి పట్టు వచ్చిన ప్రకటన దిగ్భ్రాంతిని కల్గించిందని మాస్కో పరిశీలకులు అంగీకరించారు.

పోలెండు నాయకుడు శ్రీ గోముల్కా పోలెండును పర్యటిస్తున్న హంగేరి ప్రధాని శ్రీ కాదర్ మాస్కో పరిణామాలను గూర్చి తెలుసుకుని ఆశ్చర్య చకితులైనట్టు వార్తా సంస్థ వార్త వచ్చింది. పెకింగ్‌నుంచి నూతన ధోరణికి సాందిగా కమ్యూనిస్టు నాయకత్వం మధ్య ఒకవరుస సమావేశాలు జరుగబడ్డాయని వార్సాలో విశ్వసిస్తున్నారు.

టోక్యో బర్లిన్‌లో, అనేక కమ్యూనిస్టు రాజ్యాయ ఎటువంటి వ్యాఖ్యానాలు చేయకుండా వూరుకున్నాయి కాని చైనాను సమర్థించే అల్బేనియా శ్రీ క్రుశ్చేవ్ పెకింగ్‌పట్ల శత్రు వైఖరిని అవలంబించినందున ఆయనకుఉద్వాసన చెప్పబడిందని రేడియో ప్రసారంలో వ్యాఖ్యానించింది.

లండన్‌లో, ఎదిమిస్తున్న బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ ఆర్. ఏ. బట్లర్ శ్రీ క్రుశ్చేవ్ రాజీనామా వార్తను కాపాలని బ్రిటిష్ ఎన్నికలు పూర్తయినప్పుడు ప్రకటించారని తాము అనుకోవటంలేదని, మరికొంత సమాచారం అందితే తప్ప తాము నిశ్చయమైన ఎటువంటి వ్యాఖ్యానం చేయలేమని తెల్పారు. (నాపెస్)

శాస్త్రి అభినందనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 18: బ్రిటన్‌కు ప్రధానిగా నియమింపబడినందుకు హెరాల్డ్ విల్సన్‌ను అభినందిస్తూ ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఒక సందేశాన్ని పంపారు.

చైనా అణ్వస్త్రపరీక్షా ప్రభావం

'ఆసియాకు అమెరికా రష్యాలుహామీఇవ్వాలి'

—సమితివర్గాల సూచన

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 18 : చైనా అణ్వస్త్రం ప్రేల్చిన ఫలితంగా ఆసియాదేశాలలో కలవరం పోగొట్టి మనస్థయిర్యం కలిగించడానికి అమెరికా రష్యాలు సమష్టిగా హామీ ఇవ్వాలని లేకపోతే అణ్వస్త్రాలు నిర్మించుకునే రాజ్యాలసంఖ్య పెరుగుతుందని ఐక్యరాజ్యసమితి రాజకీయ దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు. కాని క్రెమ్లిన్‌లో ఇప్పుడు అకస్మాత్తుగా వచ్చిన మార్పులవల్ల ఇలాంటి సమష్టిప్రకటన అవకాశాలు దెబ్బతిన్నాయని కూడా వీరు అంటున్నారు.

భారత ప్రభుత్వంకూడా అణ్వస్త్రాలు నిర్మాణానికి పూనుకోవలసి రావచ్చని పేరు చెప్పకుండా కొన్ని భారతీయ వర్గాలవారు చెప్పారంటూ అమెరికా విలేఖరులు పంపుతున్న వార్తలను ఈ దౌత్యవర్గాలవారు గుర్తించారు.

చైనా అణ్వస్త్రాల పేల్చివ ఫలితంగా ముందు జరిగేదేమిటి అనే విషయమై ఈ వర్గాలవారు ఇలా ఆలోచిస్తున్నట్లు పి.టి.ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు,

"చైనా అణ్వస్త్ర పరీక్షలవల్ల సైనిక ప్రాముఖ్యం ఇంతలో ఏమీ ఉండదుకాని రాజకీయ ప్రాముఖ్యం ఎటువంటిదో త్వరలోనే వెల్లడిఅవుతుంది. ఈ అణ్వస్త్ర పరీక్ష, ఐక్యరాజ్యసమితిలో చైనాకు సభ్యత్వం లభించేందుకు తోడ్పడవచ్చు. ఇక్కడ దౌత్య ప్రతినిధులు ఇప్పుడు ప్రధానంగా చర్చిస్తున్నదిరాబోవే సమావేశాలలో ఈ సమస్య వస్తుందా లేదా అనే ఇన్నాళ్ళూ సమితిలో చైనా చేరకుండా అమెరికా తీవ్రంగా అడ్డుతగిలిందని కాని, ఇందువల్ల అమెరికాయే ముమ్మందు రాజకీయంగా చైనా ప్రతిష్ట చేజేతులా పెంచినట్లయింది. 1950 ప్రాంతాలలో యుగోస్లావియా, భారతదేశాలు కోరినట్లు సమితిలో చైనాకు ప్రవేశం కల్పించి ఉన్నట్లయితే, కమ్యూనిస్టుచైనా పైనిక్కాగా శక్తివంతమైనా, అంతర్జాతీయం బలహీనమైన శక్తిగా ఉండేది. ఇలా చైనావారితో బలీయమైన రాజ్యంగానూ, అంతర్జాతీయ రంగంలో గొప్పశక్తిగా ముందుకు త్రోసుకు వస్తున్నదిగానూ తయారైంది.

పోలీ ఇప్పటికి, అణ్వస్త్రాలతు, వంప్రదాయకమైన ఇతర అస్త్రాలను విసర్జించే ప్రయత్నాలను గట్టిగా సాగింపజేస్తుఉంటుంది.

చైనా అణ్వస్త్ర పరీక్ష ఫలితంగా, ఆసియాలో కంబోడియా, ఇండోనీషియా వంటి రాజ్యాలు మరింత పెచ్చరిల్లడం చైనా మరింతగా బలపరచడం సంభవం.

పైనికంగా దానికుండే ప్రాముఖ్యాన్ని అతిగా అంచనావేయాల్సిన అవసరంలేదని, స్వేచ్ఛా ప్రపంచంతో ప్రచ్ఛాండంగా అభివృద్ధికాగలదని అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ హామీ ఇచ్చారు.

మాస్కోలో మార్పులు, చైనా అణ్వస్త్ర పరీక్ష, బ్రిటన్ ఎన్నికలఫలితం—వీటిని సమీక్షించే నిమిత్తం జాన్సన్ దిన్నికలప్రచారం మానుకొని వాషింగ్టన్ వచ్చారు. జాతీయ భద్రతామండలిని సమావేశపరచి ఈ మూడు విషయాలు చర్చించారు.

కృశ్చేవ్‌స్థానే రష్యానాయకత్వం స్వీకరించినవారు, రష్యా సమాజేతరవిధానంలో మార్పేమీ ఉండదని హామీ ఇచ్చినందుకు హామీ ఇచ్చినందుకు జాన్సన్ సంతృప్తిచెందారు.

పార్టీ తనతప్పులు విస్మరించదు

శ్రీ మికోయాన్ ప్రసంగం

మాస్కో, అక్టోబరు 18 : సోవియట్ కమ్యూనిస్టుపార్టీ తనతప్పులను విస్మరించదని రష్యా అధ్యక్షుడు శ్రీ అనాస్టాస్ మికోయాన్ 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది.

నాజీ అక్రమణనుండి ఉక్రేయిన్ విముక్తి పొందినరోజు తాలూకు 20 వ వార్షికోత్సవాల సందర్భంలో కీవ్‌లో జరిగినసభలో ఆయన ఉపన్యసించారు. రష్యా కమ్యూనిస్టుపార్టీ తన తప్పులు మరిచిపోవటం కాని, తప్పులు మూడపోవటంకాక చేయదు. పైపెచ్చు వాటిని తొలగించటానికి ఎల్లరకుగిరిపే సిద్ధాంత సంబంధమైన విత్యమవటిక్యంచేసి మెల్లమెల్లగా దేశ ఆర్థిక సంపదను పెంచటానికి పాయపడేందుకు పార్టీ తన సభ్యులను సిద్ధంచేస్తుందని ఆయన తెల్పారు. తన తప్పులను విస్మరించకపోవటంలోనే పార్టీబలం దాగిఉన్నదని ఆయన అన్నారు.

జాన్సన్ అభయం

వాషింగ్టన్, అక్టోబర్ 18: అణ్వస్త్ర రాజ్యాలలో ఒకటిగా చైనా తయారైనప్పటికి వ్యాస్తంగా" సోవియట్ యూనియన్ పట్ల ప్రజలపట్ల కల "గౌరవాభిమానాలు" శ్రీ క్రుశ్చేవ్ రాజీనామా ఏ విధమైన శాంతి కాముకులైన ప్రజలు వ్యక్తం చేసున్న ఆందోళనను "పూర్తిగా అర్థం చేసుకోవచ్చు" నని సి. పి. ఐ. వివరించింది.

గ్రామోద్యోగుల తొలగింపు జరగదు

ఉన్నితన్ సంఘ సిఫార్సులు ఆమోదించరాదని మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 18 :

గ్రామాల పునర్వ్యవస్థీకరణ, గ్రామోద్యోగుల తగ్గింపు - వీటికి సంబంధించినంతమటుకు, ఉన్నితన్ సంఘం సిఫార్సులను ఆమోదించరాదని మంత్రివర్గం నిశ్చయించినట్లు రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఇవాళ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ఇప్పటికి ఉద్యోగాలలోఉన్న గ్రామోద్యోగులు యథాతథంగానే ఉంటారని వారిని తొలగించడం జరగదని కూడా ఆయన హామీ ఇచ్చారు.

వ్యాపారస్తులకు శుభవార్త
S. R. M. T.
(శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమి॥)
కాకినాడ
పార్శిల్ లారీ డిపార్టుమెంటు
ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ మరియు ఒరిస్సా రాష్ట్రములలో కలిసి 60 వ్యాపార కేంద్రములను కలుపుచూ నడుపబడుచున్న పై సంస్థ క్రొత్తగా ఈక్రింది పార్శిల్ కేంద్రములందు తమ పార్శిల్ లారీ ఆఫీసులను తెరువనున్నదని ప్రకటింప మిక్కిలి సంతసించుచున్నారు.

కేంద్రము	ప్రారంభపు తేదీ
సర్వీపట్నం (విశాఖ జిల్లా) ఎ. పి.	19-10-'64
బలుగాన్ (పూరి జిల్లా) ఒరిస్సా	25-10-'64
జాట్నీ (ఖుర్దా రోడ్) (పూరి జిల్లా) ఒరిస్సా	25-10-'64
భువనేశ్వర్ (కటక్ జిల్లా) ఒరిస్సా	25-10-'64

మరియు
ప్రజలనుబడి వారి పోషణాదారణలు ఎప్పటివలెనే కోరుచున్నారు.
పై కేంద్రములందు పార్శిళ్ళ బుకింగు & డెలివరీ పనులు చేయబడును.
వీరు ఈ క్రింది సంస్థలకు అసోసియేట్సు :
1. మెసర్స్ నదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ (TVS) మధురై.
2. మెసర్స్ మహాలక్ష్మి ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-3.
3. మెసర్స్ బరోడా గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్, బరోడా.
4. మెసర్స్ సాత్ ఇన్సూరెన్స్ కారియర్స్, కలకత్తా.
కావలసిన యితర వివరములకు మీ సమీపమందలి మా పార్శిల్ ఆఫీసుతో సంప్రదించండి.

చైనా అణ్వస్త్ర పరీక్ష

రక్షణమంత్రి ఆందోళన :

బొంబాయి, అక్టోబరు 17: చైనా అణుబాంబు ప్రేల్చటం భయంకర పరిణామానికి దారితీసే సంఘటనగా రక్షణ మంత్రి శ్రీ చవాన్ నడిక్కడ అభివర్ణించారు.

ముందుగా యీ బాంబును ఉపయోగించని పక్షాన చైనా ప్రమాణం చేసినప్పటికీ, భారత దేశం యీ సంఘటనను అందోళనా దృష్టితో పరిశీలించవలసి ఉన్నదని శ్రీ చవాన్ చెప్పారు. కేవలం అణుబాంబు ఉన్నంతమాత్రాన రాజకీయ ప్రయోజనం సాధించగల అవకాశం ఉండటంచేత, ముమ్ముందుగా బాంబు ఉపయోగించనమోమీ నిష్ప్రయోజనమని రక్షణ మంత్రి తెలిపారు.

"మనము నిరంతరము అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంతరస్థితినైనా ఎదుర్కొనటానికి సన్నద్ధంగా ఉండాలి. భారత దేశపు యొక్క దీర్ఘకాలిక లక్షణ నిధకాలు ఆర్థికాభివృద్ధిని వివిధంగను బాధించవు" అని శ్రీ చవాన్ స్పష్టంచేశారు.

వైద్యము

కాళ్లలో అలెకలు: ఎన్నో మందులు వాడి నిరాశ చెందినవారు ఈ బహిర్నేపన తైలం వాడిన అలెకలు తిరిగి రాకుండా శాశ్వతంగా మాన్పును. వెల పోస్టు ఖర్చుతో రు 4-75. జగన్నాథ్&కో, పి.బి.1859, మద్రాస్-1

కావలెను

మెట్రిక్, పి.యు.సి., ఎస్.ఎస్.ఎల్.సి. విద్యార్హతలు గలవారి నుండి టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్స్, వైర్‌లెస్ ఆపరేటర్లు, టెలిఫోను ఆపరేటర్లుగా ట్రెయినింగుపొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. వేతనం 125 నుండి 220 రూపాయలు జీతములతో టెలిగ్రాఫ్, టెలిఫోన్, వైర్లెస్ శాఖలలో ఉద్యోగములు పొందవచ్చును. మిగతములకు దరఖాస్తు ఫారమునకు 25 పై. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలి టెక్నాలజీ, ఛీన్నుపేట, రాజమండ్రి-2.

కథాంజలి దీపావళి సంచిక 28-10-64 వ తేది వెలువడుతుంది

త్రివర్ణ ముఖచిత్రం, 112 పేజీలు గల వంచిక వెల 0-75 పైసలు మాత్రమే. పిలెంట్లు 25% కమీషను మినహాయించుకుని వెంటనే డబ్బు పంపి కాపీలు రిజర్వు చేసుకోవాలి. విడి ప్రతి కావలసినవారు రూ 1-25 పంపితే కాపీ రిజిస్టరుద్వారా పంపబడును. కథాంజలి, 32కృష్ణప్పనాయకటాంక్‌విధిమద్రాసు-1

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1.50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8; మ: 1-30; సా: 6; రా: 9.]

మంగళవారం, అక్టోబరు 20

హైదరాబాద్ - ఎ

ఉ. 6-30 సుప్రభాతం, 6-45 (విజయవాడనుండి రిలే) 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-30 పి. పరలక్ష్మి 7-45 కుమార్ విస్సే. ఖయాల్ 8-15 విజయవాడ వలె.

మ. 11-45 ఉన్నత పాఠశాలలకు 12-15 జైనుల్ అబిదీన్: మజల్ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 (విజయవాడ నుండి రిలే) 1-30 వాద్యగోష్ఠి: 2-00 జైనుల్ అబిదిన్: ఘజల్ 2-20 సుబద్ధ సంగీత్: నూర్జహాన్ బేగం.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 బి వలె 7-15 నారదానీ 7-45 రేడియో వార్తావాహిని 8-00 (విజయవాడనుండి రిలే) 8-30 (పసంగం (హిందీ) 10-00 కుమార్ విస్సే: ఖయాల్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11-45 ఎ వలె 2-10 పి, అరుణాచలం: నాదస్వరం.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-30 జానపద గేయాలు 7-45 ఎ వలె 8-30 లఘుచిత్ర: 8-40 ఎ వలె 9-15 విజయవీచిక 9-30 ఎ వలె 10-00 సి. పరలక్ష్మి 10-30 ఎ వలె 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 లలోదయం 6-45 భక్తి రంజని 7-15 పలురంగం 7-30 ఆర్. వి. గుడిపాటి సితార్ 8-15 ప్రాంజలి 8-30 మిట్టపల్లి నత్యనాథి.

మ. 11-30 వాద్యసంగీతం 11-45 (హైదరాబాద్‌నుండి రిలే) 12-30 (హైదరాబాద్ నుండి రిలే) 1-00 విజయవాడ 1-30 గానమధ.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 (హైదరాబాద్‌నుండి రిలే) 8-00 ఒకేకంఠం నద్యరూపకం 8-30 ఉభయకుశలోపరి 8-45 లలిత సంగీతం 10-00 మిట్టపల్లి నత్యనాథ 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 6-50 నేటి కార్యక్రమ వివరణ, 6-55 సుప్రభాతం 7-00 తుది ప్రాదర్శన్ 7-15 త. వా. 7-30 ఇశైవణ్ణం 7-45 వార్తావాహిని (తమిళం) 7-55 ఈమాపవు పాట: ఎస్. జానకి 8-00 మధురగీతం.

మ. 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 మాదర్‌గస్పి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 నాతా వరణ నూచన, 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు.

సా. 6-30 కల్లిడై కురిచి 6-05 ప్రాంతీయ శోయిదిగల్ 6-15 శోయిది కురిచ్చిగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 చిత్రగానం 7-45 మద్రాస్ బి వలె 8-55 విరామ సంగీతం 9-00 సంగీతనూల 9-15 లలిత సంగీతం 9-30 మెల్లిశై 9-45 జాతీయ సమైక్యతాదినోత్సవము (తమిళం) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీటర్లు)

ఉ. 6-45 ఎ వలె 7-15 సంగీతమంజరి 7-30 ఎ వలె.

(211.3, 41.90 మీటర్లు)

మ. 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ వలె 1-00 టి. కే. వెంకట రామన్ 1-40 గీతమంజరి 2-00 మధుర గీతం 2-10 ఎ వలె.

(211.3, 60.98 మీటర్లు)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 కల్లిడై కురిచి ఎస్. లక్ష్మీసుబ్రహ్మణ్యం 7-15 వేణువు, క్లారినెట్: 7-30 జాతీయ సమైక్యతపై పద్యాలు (తమిళం) 7-45 తిరుచ్చి వలె 8-55 అం. ప్రసంగం 9-15 అం. కార్యక్రమం 9-30 ఢిల్లీనుంచి రిలే 10-00 సంగీత మృదంగం 10-35 ప్రసార సమాప్తి.



టోకియో ఒలింపిక్స్‌లో 13 వ తేదీన హాకీ పోటీలో భారత్ జర్మనీని ఓడించింది. జర్మన్ గోలువద్ద దర్శన్‌సింగ్ (భారత్) థియమీబంతిపై ఆధిపత్యానికి పెనుగులాడుతున్నప్పటి చిత్రమిది.

టోకియో ఒలింపిక్స్‌లో 11 వ తేదీన మిడిల్ వెయిట్ వారికి ఫ్రీస్టయిల్‌లో జరిగిన కుస్తీపోటీలలోమంగోలియా మల్లుడు భోర్లూ ఫిలిప్పీన్స్‌జెట్టి గార్సియాను ఇబ్బందితో పెట్టినప్పటిచిత్రం తుదకు మంగోలియన్ గెలిచారు.

క్రీడారంగం

ఫైనల్సులో గురుబాచన్ : భారత హాకీజట్టు గెలుపు

కుస్తీ, సైక్లింగ్, షూటింగ్ పోటీలలో ఓటమి

టోకియో, అక్టోబరు 18:

నేడిక్కడ 18 వ ప్రపంచం ఒలింపిక్ పోటీలలో భారత ఎల్డ్లెటిక్ జట్టుకెప్టెన్ శ్రీ గురుబాచన్ సింగ్ 110 మీటర్ల హర్డిల్స్‌లో ఫైనల్సు చేరుకొన్నారు. ఈసారి మరీ భారతీయుడు ఇంతటి ఉన్నతస్థానానికి రాలేదు. గురుబాచన్ ప్రతిభవల్లపాయింట్ల అనధికార అంచనాలో భారత్‌కు తొలిసారి ఒక్కపాయింటు వచ్చింది.

నేడు హాకీపోటీలో భారత్ కెనడాను 3-0 గోలులతో ఓడించింది.

గ్రీకో-రోమన్ కుస్తీ పోటీలో మూడవ రౌండ్‌లో బీషాంబర్ ఓడిపోవడంతో, మాల్వా పోటీల నుంచి నిష్క్రమించడంలో భారత వస్తాదులందరూ రంగంనుంచి విరమించినట్లనే అయింది

సైక్లింగ్, డైవింగ్ షూటింగ్ పోటీలలో కూడా భారతీయులు ఓడిపోయినారు.

మొత్తంమీద జట్లలో అమెరికా దేశముందంజ.

నిన్న, నేడు జరిగిన పోటీలలో అతిముఖ్యమైనవాటి ఫలితాలు:

ఎథ్లెటిక్స్

100 మీటర్ల హర్డిల్స్: సెమిఫైనల్సు (1) మిక్లాటోవ్ (రష్యా) 13.9 సెకండులు. (2) గురుబాచన్‌సింగ్ (భారత్) 14.0 సె. (రష్యన పూర్వపు రికార్డు 14.1 సె. షట్‌పుట్: ఫైనల్సు (1) లాంగ్ (అమెరికా) 66 అడుగుల 8¼ అంగుళాలు (2) అమెరికా (3) హంగరీ.

హైజంప్: ఫైనల్స్ (1) ఫెడోటోవ్స్ (అమెరికా) 5.10 మీటర్లు (అమెరికా) (2) జర్మనీ (3) జర్మనీ.

200 మీటర్ల పరుగు: ఫైనల్సు (1) కార్ (అమెరికా) (2 అమెరికా (3) టిసి

వుంటు స్వీడన్‌లోనేవుంది. స్వీడన్ భారత దేశములో ఏడు పరిశ్రమలను నిర్మిస్తున్నది. 5 మహారాష్ట్రంలో, 2 మద్రాస్‌లో ఉన్నాయి. మద్రాస్ ముందరంగా గలదని అనిపిస్తున్నాను.

భారతదేశములో స్వీడన్ రాయబారి శ్రీ క్రాన్‌బుక్ ఫాక్టరీలు ప్రారంభించి పరిశ్రమలకై నా వ్యాపార రంగములకు ప్రధాన పాత్ర ఉంగలదని స్వీడన్‌లో 93శాతం పరిశ్రమలు వ్యాపారరంగములోనే ఉన్నాయన్నారు "పెట్రోకెమికల్స్ ప్రణాళిక రచనలో సహకారం, సలహాలు యంత్రాలకై ప్రధాన స్థానము ఏర్పడిందని ఆయన అన్నారు.

స్వీడన్ భారత దేశమునకు యథాశక్తి సహాయం చేస్తున్నదని, ఈ కర్మాగారము భారతదేశానికి అత్యవసరమైన పరిశ్రమను నమకూర్చుగలదని అభిప్రాయపడ్డారు రాయబారి చెప్పారు.

రాయబార కార్యదర్శి మేనేజింగ్ డైరెక్టరు శ్రీ యం. ఆర్. ప్రతాప్ వందన సమర్పణ చేశారు.

పెరూ: దక్షిణ కొరియా 84-57.
"ఏ" వర్గం: రష్యా: జపాన్ 72-59.
ఇటలీ: హంగరీ 77-73.
ప్యూర్టోరికా: పోలెండు 60-60.

వాలీబాల్

వాలీబాల్ పోటీల ఫలితములు:
రుమేనియా: పోలెండు 15-9, 15-6, 15-13 పాయింట్లు.
బ్రాజిల్: దక్షిణ కొరియా 3-1 గేములు.

పతకముల వివరం

స్వర్ణ పతకములు పొందిన దేశాల వరుస క్రమమిది. రజత, కాంస్య పతకముల వివరము కూడా తెల్పబడింది. (17 వ తేదీకి పోటీలు పూర్తి అయినప్పటి స్థితి):

అమెరికా	23-15-14
రష్యా	11-9-13
హంగరీ	4-4-3
ఆస్ట్రేలియా	4-2-6
జపాన్	4-0-3
పోలెండు	3-2-4
జర్మనీ	2-10-5
బ్రిటన్	2-7-0
బల్గేరియా	2-2-1
చెకోస్లావేకియా	2-1-2
బెల్జియమ్	2-0-9
రుమేనియా	2-0-0
ఇటలీ	1-4-2
టర్కీ	1-3-1
హాలెండు	1-2-3
కెనడా	1-1-1
డెన్మార్క్	1-0-1
ఫిన్లెండు	1-0-0
న్యూజిలెండు	1-0-0

భారత్‌కు 27 వ స్థానం

అనధికార పాయింట్ల అంచనాబట్టి భారత్ 27 వ స్థానంలో యున్నదున్నది.

దురానీపజ్జ మూడవ టెస్ట్

కలకత్తా అక్టోబర్ 18: భారత్-ఆస్ట్రేలియా మూడవ క్రికెట్ టెస్ట్ పోటీలో నేడు (రెండవరోజు) ఉదయమే ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 174 ఎరుగుకే 'ఆల్ ఔట్' అయింది. సగం దుంపి 73 పరుగులకు ఆరువికెట్లు తీసుకొన్నారు.

భారత్ 'లంచ్' వేళకు మొదటిఇన్నింగ్స్‌లో ఎట్టీ నష్టంలేకుండా 35 పరుగులు గావించింది.

స్కోరు సంగ్రహ స్వరూపమిది:

ఆస్ట్రేలియా: మొదటి ఇన్నింగ్స్-174 (రవి 50 సింప్సన్ 67 లెడ్‌బెల్-బాల్ కాలేదు 32 నర్జి 38 పరుగులకు మూడు, దురానీ 73 పరుగులకు ఆరువికెట్లు, చంద్రశేఖర్ 39 పరుగులకు ఒకవికెట్ నష్టపరిచారు)

పిట్సుగడిన దశాలు-మొదటి ఇన్నింగ్స్ 97 పరుగులకు. 2-104 3-109 4-109 5-145 6-165 7-167 8-167 9-169.

భారత్: మొదటి ఇన్నింగ్స్-ఎట్టీ నష్టం లేకుండా 35.

బక్నోర్ (26), జయసింహ (9) బ్యాట్ చేస్తున్నారు.

భారతీయ చైనీయుల సంఘం ఆందోళన

కలకత్తా, అక్టోబరు 17: కమ్యూనిస్టు చైనా, పన్ను అణుబాంబును ప్రేల్చినందుకు కలకత్తాలోని చైనీయులమధ్య తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది.

అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశం

మద్రాస్‌నుండి గుంటూరుకు ప్రత్యేక రైలు

హైదరాబాద్, అక్టోబరు 17: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ, ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఆనేకమంది నాయకులు, ప్రతినిధులు ప్రత్యేకరైల్లో అఖిలభారత కాంగ్రెసు సంఘసమావేశానికి గుంటూరు చేరుకుంటారు. ఈ రైలు నవంబరు 6 రాత్రి 10 లకు మద్రాస్ సెంట్రల్‌నుండి బయలుదేరి మర్నాడు ఉదయం 10 గంటలకు గుంటూరు చేరుతుంది. కాంగ్రెసు అధ్యక్షులిచ్చిన ఉత్తరవుతో సమావేశము జరిగేచోటును తీసుకొనివెడతారు.

గుంటూరు ఏ. ఐ. సి. సి. సమావేశం

విదేశ వ్యవహారాలకు ప్రాధాన్యం

మద్రాస్, అక్టోబరు 17: గుంటూరులో నవంబర్ 7 నుండి జరిగే అఖిలభారత కాంగ్రెసుసంఘం సమావేశములో విదేశ వ్యవహారాలు ప్రధానాంశముగా చుండగలవని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ నేడు ఇక్కడ చెప్పారు.

శ్రీ కామరాజ ఇవాళ మధ్యాహ్నం విమానములో ఢిల్లీనుండి తిరిగివచ్చారు.

శ్రీ వై.బి. చవ్వన్ నాయకత్వములో మార్పులు గూర్చి ప్రస్తావించి శ్రీ కృష్ణమేనన్ భారత దేశమునకు మంచి స్నేహితుడన్ని, శ్రేయోభిలాషియని పత్రికాప్రతినిధులతో శ్రీ కామరాజ అన్నారు.

"శాంతికోసము కృషి చేసిన ముగ్గురు మహానాయకులను ప్రపంచము కోల్పోయినది. అది చాలా విచారకరము" అని శ్రీ కామరాజ చెప్పారు. ఆ ముగ్గురు శ్రీ కెనెడీ, శ్రీ నెహ్రూ, శ్రీ క్రుశ్చేవ్‌లని ఆయన అన్నారు. రష్యా, భారతదేశాలమధ్య సంబంధాలలో మార్పు వుండదనే అభిప్రాయాన్ని ఆయన వెల్లడించారు.

వారములో బియ్యంకోసము ప్రజలు పడుతున్న అవస్థలనట్లు ఆయన ఆందోళన వ్యక్తముచేసి 19 వ తేదీన మధురకు వెళ్లేలోగా మంత్రులతో సంప్రదిస్తామని చెప్పారు.

శ్రీ కామరాజ 23 వ తిరిగివచ్చి అ మర్నాడు బయలుదేరి ఢిల్లీ నెడతారు.

ఏ. ఐ. సి. సి. కి 25 మంది నియామకం

న్యూఢిల్లీ, అక్టోబరు 17: అఖిలభారత కాంగ్రెసు సంఘానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ ఈ దిగువ 25 మంది సభ్యులను నామినేట్ చేశారు.

వారు శ్రీ ఎం. పౌచ్. శామ్యుల్ (ఆంధ్ర), శ్రీమతి రాజకుమారీ దేవి (బీహారు), శ్రీమతి జహానార జైపాల్‌సింగ్ ఎం. పి. (బీహారు), శ్రీ రఫీక్ ఆలం హిందూస్తానీ (బీహారు), శ్రీ చంద్రమణిలాల్ చౌదురి (బీహారు), శ్రీ రజేంద్రసింగ్ (బీహారు), శ్రీమతి జమునా దేవి ఎం. పి. (మధ్యప్రదేశ్), శ్రీమతి విజయరాజేసిందియా ఎం. పి. (మధ్యప్రదేశ్), శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి ఎం. పి. (మైసూరు), ప్రొఫెసర్ దినాస్ చంద్రభట్ ఎం. పి. (బంగాల్). శ్రీ మణిరాంకాంత్ (ఉత్తరప్రదేశ్). శ్రీ పిజ్యోలాల్ సాక్యేనా (యు. పి.), శ్రీ సైదాసింగ్ (యు. పి.) శ్రీ రిషింగ్‌కిషాంగ్ ఎం. పి. (మణిపూర్).

అఖిలభారత కాంగ్రెసు సంఘానికి తాత్కాలిక సభ్యులను కార్మిక, యువజన, అల్పసంఖ్యాక వర్గాలనుండి ప్రతినిధులుగా ఎన్నుకున్నారు.

వారు శ్రీ కాశీనాథ్ పాండే ఎం. పి. శ్రీ ఎస్. ఆర్. వాసదేవ (ఇరుపురు ఐ. ఎన్. టి. యు. సి. కి చెందినవారు), శ్రీ కుటుంబ కె. ఎల్. బాల్మీకి ఎం. పి. ఎస్. ఎస్. కబ్రా (ఇండస్ట్రీస్), రాజేశ్వర్‌సింహా, ఎస్. పి. బాలకృష్ణన్ (వీరిలో ఇరువురు జాతీయ యువజన కాంగ్రెసుకు చెందినవారు). ఫకీర్ సింగ్ అజాద్, కె. పి. దెడ్డి, ఎల్.సేన్, శ్రీ భద్రయాజి, (వీరిలో ఇరువురు జాతీయ యువజన కాంగ్రెసుకు చెందినవారు).

లండన్‌లో హిందూ దేవాలయ స్థాపన

లండన్, అక్టోబరు 15: లండన్‌లో హిందూ దేవాలయాన్ని ఒకదాన్ని, భారతీయ సాంస్కృతిక కేంద్రాన్ని ఒకదాన్ని నిర్మించదలచి పోత్సాహంతో నిర్మాణపనులు జరుగుతున్నాయి. దేవాలయం నిర్మాణంకోసం అప్పుడే లండన్‌లో భూమిసేకరించబడింది. సాంస్కృతిక కేంద్రాన్ని నడపడానికి భారత్‌లో ఒక 'ధర్మసంస్థ' నిర్వాటుచేయబడింది.

విద్యార్థులబుద్ధివికాసానికి ఆంగ్లభాష ఆవశ్యకత

రాజలక్ష్మి విద్యాలయ ప్రారంభోత్సవసభలో వివరణ

మదరాసు, అక్టోబరు 17: ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యాభోధన వేరుబాటు సులభమనీ, కళాశాల విద్యార్థులకు మరింత సులభమనీ, ప్రత్తి విద్యా సంస్థల విద్యార్థుల విషయంలో అత్యంత సులభమనీ పేర్కొంటూ, అయితే బాల బాలికల విద్యాబోధనమాత్రం పిల్లలకు కష్టసాధ్యమైనదనిగా నిలువురు విద్యావేత్తలు ఈ 15 సాయంత్రం కోడంబాకం ట్రస్టుపురం వద్ద పులియూర్ రెండవ మెయిన్‌రోడ్డులో నెం. 11 రాజలక్ష్మి విద్యాలయ ప్రారంభ దినోత్సవ సమావేశంలో పేర్కొన్నారు.

మిగురంగోని ప్రముఖ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (కోడంబాకం) గౌరవాచార్యులు శ్రీ కె. ఆర్. సుందరరాజన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించగా భారత పౌరస్వత్వం స్వీకరించిన ఆంగ్లమహిళ కోపీ లెదర్ కంపెనీ డైరెక్టర్ శ్రీమతి ఇడా ఎల్. చేంబర్స్, ఆంగ్లం బోధనభాషగా ఈ విద్యాలయానికి ప్రారంభోత్సవం జరిపారు.

రాజలక్ష్మి విద్యాలయ ట్రస్టు అధ్యక్షులు శ్రీ కె. వినాయకం ప్రారంభంలో ముఖ్య అతిథులకు, తదితర ఆహూతులకు స్వాగతం చెప్పుతూ విద్యాలయ చరిత్రను వివరించారు. ఈ విద్యాలయం ఆంగ్లం బోధన భాషగా అందిన తరగతివరకు బాల బాలికలకు తరగతులు నిర్వహిస్తుందని ఆయన చెప్పారు. మాతృభాష ప్రాధాన్యాన్ని ఉద్ఘాటిస్తూ అంటే బయట ప్రపంచంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పరిణామాలను గ్రహించాలన్నా బాల బాలికల బుద్ధి వికాసాన్ని, దృక్పథాన్ని విస్తృతం చేయాలన్నా ఆంగ్లభాషను సరిగా నేర్చుకొనవలసిన అవసరమున్నదని శ్రీ వినాయకం నొక్కి చెప్పారు. స్వాతంత్ర్యాన్ని సంపాదించిన ఈ 17 సంవత్సరాల్లో భారతదేశం ఇంత అభివృద్ధి సాధించిందంటే అందుకు ఆంగ్లభాష చాలావరకు దోహదం కలిగించినట్లు చెప్పవచ్చునన్నారు. కేవలం ఒక్క మాతృభాషనే అభ్యసించిన బాల బాలికలు ఉత్తమ పౌరులు కాజాలరన్నారు. తమ పాఠశాల అధ్యాపకబృందంలో ఉత్తమ అర్హతలుగల ఆంగ్లో ఇండియన్లు అధికంగా ఉన్నారని ముందు అయిదు తరగతులతో ప్రారంభించి క్రమంగా మెట్రిక్‌వరకు ఇవ్వాలని యోచిస్తున్నామని శ్రీ వినాయకం తెలిపారు.

పిమ్మట విద్యాలయం మేనేజరు కరస్పాండెంటుఅయిన శ్రీమతి కె. నరస్వతి వినోదిని సమర్పిస్తూ ఆంగ్లబోధన భావపట్ల ప్రత్యామ్నాయాల నిర్వహణను విమర్శించారు. తమ తల్లిగారైన శ్రీమతి రాజలక్ష్మి ప్రస్తావించి కార్యం 1953 లో మూతైపోయిన ఆంగ్లము, తమిళము బోధన భాషలుగా ఒక పాఠశాల ప్రారంభింపబడ్డదనీ, ఇప్పుడు ఆంగ్లం బోధన భాషగా ఈ శాఖ పాఠశాలను ప్రారంభిస్తున్నామనీ శ్రీమతి నరస్వతి చెప్పారు. నర్సరీ మొదలు అయిదవ తరగతివరకు తరగతులు నిర్వహింపబడుతున్న ఈ విద్యాలయంలో వందమంది పైచిలుకు విద్యార్థులున్నారన్నారు.

శ్రీ సుందరరాజన్ తమ అధ్యక్షోపన్యాసంలో ఈ పాఠశాల నిర్వహణకు శ్రీమతి నరస్వతి ప్రదర్శిస్తున్న శ్రద్ధాసక్తులను కొనియాడారు. ఇలాంటి ప్రాంతాల్లో పాఠశాలలకు నగరవాసులే కాకుండా బయట ప్రజలు గూడా ఉదారంగా సహాయం చేయవలసిన అవసరాన్ని గురించి ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు. రాజలక్ష్మి విద్యాలయానికి శక్తికొలది సహాయం చేయగలనని గూడా శ్రీ సుందరరాజన్ వాగ్దానంచేశారు. బాల బాలికల విద్యాబోధనకు మహిళలు అదే అంతులైన అధ్యాపకులుగా ఆయన పేర్కొన్నారు.

విద్యాలయ బాల బాలికల నృత్య, సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం శ్రీమతి ఇడా చేంబర్స్ పాఠశాలను ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఉత్సవానికి కోడంబాకం పుదూర్ పాంతంలోని విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు హాజరైనారు.

ఆసమావేశంలో విద్యార్థులు ముందుకు చైనా సమస్యలో వచ్చ బాడ్‌సంచి. తెలుగు తరగతులు నూతన ప్రారంభించగలమని శ్రీ వినాయకం 'ఆంధ్రపత్రిక' ప్రతినిధికి చెప్పారు.

ఉద్యానం ప్రాంతపు చెరువుల మరమ్మతులు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

గుడుపడ్రి, అక్టోబరు 17: వెనుకబడిన ఉద్యానం ప్రాంతంలోని దాదాపు ఒంటేరు చెరువు, పెద్దచెరువు, పత్తిబండ, తాటిబండు అడ్డబంధ మొదలగు చెరువులకు మరమ్మతులు జరిపించి, చెరువులు కట్టించవలసినదిగా ప్రభుత్వమునకోరుతూ గంగ కనిదారం ఇక్కడ పరిశీలనకై ఒక తీర్మానించింది.

పై చెరువులక్రింద పొలాల ఎకరాల మాగాణిపున్నదని, ప్రతి సంవత్సరం బాగు పురం కొండ నదులనుండి యీ చెరువులకు మేటవేయడంవల్ల చెరువులో నీరు నిలవలేదని తీర్మానంలో పేర్కొనబడినది.

సభకు శ్రీ గూరకలరామన్న అధ్యక్షత వహించారు. శ్రీ ధర్మపురి కృష్ణ, శ్రీ ఏస్. గోవిందమూర్తి ప్రసంగించారు.

ఈ చెరువుల మరమ్మతు కార్యక్రమం వారితో సంప్రదించి, శ్రీ గోవిందమూర్తి అధ్యక్షతన కమిటీ ఏర్పాటైనది.

చైనా అణ్వస్త్రపరీక్ష శాంతి విద్రోహచర్య

అమెరికా, యుగోస్లావియా, బ్రిటన్ విబంధరాజ్యాల ఖండన

ఇప్పుడు ప్రేల్చింది నాటు అస్త్రమేనని సైనికంగా పెద్ద ప్రాముఖ్యంలేదని కొందరి వ్యాఖ్య

వాషింగ్టన్, అక్టోబరు 18:

చైనా అణ్వస్త్రపాటవపరీక్షను జరపడం శాంత్యుద్యమానికి, శాంతి వాతావరణానికి, శాంతియుత సహజీవన సూత్రానికి విరుద్ధమని అమెరికా, బ్రిటన్, యుగోస్లావియాలు ఖండించినవి.

చైనా ప్రయోగించిన అస్త్రంపటిమ చూడగా అణ్వస్త్ర రాజ్యంగా అది పరిణతి చెందడానికి చాలాకాలం పట్టవచ్చునని, అందుచేత ఆసియా సైనిక పరిస్థితిలో మార్పు లేవి ఇంతలో రాబోవని పాశ్చాత్య అగ్రరాజ్యాలు భావిస్తున్నవి.

చైనా అణ్వస్త్ర పాటవపరీక్షలవల్ల ఆసియాలో సైనిక పరిస్థితి మారబోదని లండన్‌లో నిన్న కొత్త లేబర్‌పార్టీ ప్రభుత్వం ప్రకటించింది.

చైనా అణ్వస్త్ర శక్తిలో ఊహించగం అభివృద్ధి సైనిక బలాబలాలలో పెద్ద మార్పు తెచ్చేదేమీకాదని లేబర్‌పార్టీ ప్రభుత్వం గత రాత్రిచేసిన ప్రత్యేక ప్రజటనలో పేర్కొన్నది.

శ్రీ హెరాల్డ్ విల్సన్ ప్రధానమంత్రి అయిన 24 గంటలలో వెలువడిన ఆ ప్రకటన ఆయన వ్యక్తం ఆమోదం పొందినట్లు లండన్‌వార్త తెల్పుతున్నాయి.

అణ్వస్త్రపాటవ పరీక్షా నిషేధ పరిమిత ఒప్పందంపై బ్రిటిష్ ప్రభుత్వ వైఖరిలో మార్పులేదని, ఆగ్నేయ ఆసియాలో వహించిన రక్షణ బాధ్యతలను సంపూర్ణంగా నిర్వహించేందుకే కృతనిశ్చయమై వున్నదని ఆ ప్రకటన విశదంచేసింది.

ప్రపంచ ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా, మాస్కో ఒప్పందం కలిగించిన ఆశాభావానికి విఘాతం కలిగిస్తూ చైనా చేసిన చర్య బ్రిటిష్ ప్రభుత్వానికి తీవ్రమైన ఆశాభంగం కలిగించిందన్నది.

పాటి అస్త్రం ప్రయోగానికి, అణ్వస్త్ర రాజ్యంగా రూపొందడానికి చాలా వ్యత్యాసంవున్నందున ఆసియాలో సైనికపరిస్థితిలో మార్పు వుండబోదన్నది.

సహజీవనసూత్రానికి విరుద్ధం
బెల్గ్రేడ్ ఖండన

బెల్గ్రేడ్, అక్టోబర్ 18: చైనా చేసిన అణ్వస్త్రప్రయోగం శాంతియుత సహజీవన సూత్రాలపట్ల చైనానాయకుల అలక్ష్యానికి నిదర్శనమని యుగోస్లావ్ అధికారవర్గాలు ఖండించినవి.

శాంతిఉద్యమాన్ని ఆసియా, ఆఫ్రికాలోని నూతనరాజ్యాల అభిప్రాయాన్ని తాము బలపరుస్తామని చైనా ఎంతకాలమో చేసిన ప్రచారం అసత్యమని తేలిపోయిందన్నారు.

అంతర్జాతీయసమస్యల శాంతియుత పరిష్కారాన్ని చైనా అభిలషించడంలేదని, పరిస్థితిని మరింత ఉద్రిక్తం చెయ్యగోరుతున్నదని కమ్యూనిస్టుపార్టీ అధికారి ఒకరు విమర్శించారు.

జపాన్ భారత్, పాకిస్తాన్‌లకు బెడద

టోకియో, అక్టోబర్ 17: చైనా అణ్వస్త్రంప్రేల్చినల్ల ఇనించిన రేడియోధార్మిక శక్తితరంగం వేటిసియంకాలం జపాన్‌మీదుగా వయనించగలదని శాస్త్రజ్ఞులు తెలియజేశారు

అణుధూళి రష్యా, మంగోలియా భారత్, పాకిస్తాన్‌లలోని కొన్ని భాగాలపై గాలివాసిలబట్టి పడివుండవచ్చునని కూడా అన్నారు.

జపాన్ రాజధాని టోకియోలో ఇప్పుడు ప్రపంచం ఒలింపిక్ పోటీలు జరుగుతూవుండడం గమనార్హమంటున్నారు. ప్రపంచ రాజ్యాల క్రీడాకారులు యిప్పుడు టోకియోలో వున్నారు.

చైనా ప్రేల్చింది "నాటుబాంబు" అని, సరిగా భూకంపం సంభవించిన సమయంలోనే ప్రయోగంకూడా జరిగిందని చెబుతున్నారు.

కైరో విభ్రాంతి

కైరో, అక్టోబర్ 17: ఈమధ్య ఇప్పటి జరిగిన విబంధరాజ్యాల మహాసభ అణ్వస్త్రాలు లేని రాజ్యాలు అణ్వస్త్రపాటవ పరీక్షలను తలపెట్టవలదని విజ్ఞప్తిచేసినా చైనా అట్టిపరీక్ష జరపటం సంయుక్త అరబ్‌రిపబ్లిక్ అధికారులకు దిగ్భ్రాంతి కలిగించింది.

చైనాకు ప్రతివిధిరూపాన్ని సంపాదించని భారతప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి చేసిన సూచనను మహాసభ అమలుపరచకపోవడంవల్ల పరిశీలకులు విచారం వ్యక్తపరచుచున్నారు.

శాంతికోసం కృశ్చేవ్ కృషి
రాజాజీ ప్రశంస

క్రిమియా అక్టోబరు 16: శ్రీ కృశ్చేవ్ పదవి విరమణవల్ల శ్రీ సి. రాజగోపాలాచారి వేళు తమ విచారాన్ని వెల్లడించారు.

"ప్రపంచ మహాపురుషులలో ఒకరు, అతి సమర్థుడు, వింతలమైన పడతగిల్గిన శ్రీ కృశ్చేవ్ మరుగులోకి వెళ్లాలని విశ్రమించుకున్నారు. శ్రీ కృశ్చేవ్‌ను వర్తమాన రాజకీయ కోత్తలో సమర్థులని, నియంతలలో కల్లా దిట్టయనిచెప్పవచ్చు. అధికారాన్ని బచ్చికముగా వదులుకుని ప్రపంచములో అధికారములో వున్నవారికి మార్గదర్శకులుగా వ్యవహరించారు" అని శ్రీ రాజగోపాలాచారి అన్నారు.

పోట్రీ శేషుడైన అమెరికా అధ్యక్షులితోపాటు శ్రీ కృశ్చేవ్ ప్రపంచ శాంతికోసము విరళంతరముకృషిచేశారనీ, ఉద్రిక్తతను తగ్గించుటకు యుద్ధభీతిని తొలగించుటకు ఆయన ప్రశంసనీయమైన కృషిచేశారని రాజాజీ అన్నారు.

శ్రీ కెనెడీ, శ్రీ బ్రెజ్‌నెవ్‌లు కూడా శాంతికాముకులు కాగలరని ఆశిద్దామన్నారు.

35 లక్షల దాపుడుధనం బొంబాయిలో స్వాధీనం
కృష్ణమాచారి వెల్లడి

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, అక్టోబరు 17: బొంబాయిలో రాబడివున్న అధికారులు ఒక వ్యక్తి ఇంటిని సోదాచేసి రు 35 లక్షల దాపుడు ధనాన్ని స్వాధీనంచేసుకున్నారని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

వారు అక్కడ సోదయాత్ర జరుపుదూ రాబడినన్ను ఒట్టవలసియున్న 50,000 మంది కొత్తవారిని కనుగొన్నారని మంత్రి తెల్పారు. పన్ను ఎగవేత ఎక్కువగా ఉన్నదనే విషయాన్ని ఆయన అంగీకరించారు. అయితే ప్రభుత్వం యిప్పుడు పన్ను ఎగవేస్తున్న వారెవరో కనిపెట్ట గల్గుతున్నదని, ప్రజల సహకారం లేకపోతే పన్ను ఎగవేతను నిరోధించలేమని ఆయనచెప్పారు.

19,60,000 డాలర్లు భారత్‌కు కెనడా ఋణం

అట్టావా, అక్టోబర్ 16: పరిశ్రమలలో వినియోగించే కొలుములను కెనడానుండి కొనుగోలుచేసికొనుటకు కెనడా భారత్‌కు 19,60,000 డాలర్ల ఋణమిస్తున్నది. [illegible] కెనడాప్రభుత్వం పంత [illegible] వేరు వ్యాపార, వాణిజ్యశాఖల [illegible] షిప్ ప్రకటించారు. [illegible] ఇండియాస్టీల్ ఉక్కుకంపెనీకి [illegible] ఇవ్వబడింది. దుర్గాపూర్‌లో వెలసిన [illegible] పరిశ్రమ ఉక్కుకర్మాగారానికి [illegible] సమీపిల్లులకు అవసరమైన [illegible] దీనికొంటుంది.



రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ ఈ 15 వ తేదీన సికింద్రాబాదులో సైనిక సాంకేతిక దళానికి పతాకం బహూకరించారు. ఆ సందర్భంలో ఏర్పాటైన కవాతును రాష్ట్రపతి తిలకిస్తున్నప్పటి చిత్రం. పదాతిదళసేనాని జనరల్ జె. ఎన్. చౌధురినికూడా చిత్రంలో చూడవచ్చు.

కృశ్చేవ్ పైఆరోపణలు: 19 తేదీన రెడ్ స్క్వేర్ సభలో అధికారప్రకటన

రష్యా మాజీ ప్రధానికి గృహనిర్బంధం

మాస్కో, అక్టోబర్ 17: సోమవారం నాడు క్రెమ్లిన్ చేయనున్న ఒక ప్రధాన ప్రకటనలో శ్రీ కృశ్చేవ్ తొలగింపుకు సంబంధించిన మరికొన్ని వివరాలు వెల్లడి కావచ్చునని అభిజ్ఞవర్గాలవారు వేడు ఇక్కడ పేర్కొన్నారు.

ఇటీవల అంతరిక్షయాత్ర జరిపి, సురక్షితంగా తిరిగివచ్చిన ముగురు వ్యోమగాముల గౌరవార్థం మాస్కోలో జరుగనున్న కవాతు సందర్భంగా రష్యన్ నాయకులు, దేశీయ, విదేశీయ సమస్యలపై తమవైఖరిని వివరించవచ్చునని, వీరు అనుకుంటున్నారు.

శ్రీ కృశ్చేవ్ స్థానే పార్టీనాయకుడు అయిన శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్‌గాని, నూతన ప్రధానమంత్రి శ్రీ ఎలెక్సీ కోసిగిన్‌గాని రెడ్ స్క్వేర్‌లో చేయనున్న ప్రసంగంలో ఏది వ్యక్తం కావచ్చునని కూడా అభిజ్ఞులు భావిస్తున్నారు.

"తెలివితక్కువ తాంత్రికం", "తొందరపాటు నిర్ణయాలు", "పడకకుర్చీ పద్ధతులు" కొనసాగించి ఉండటంవల్ల శ్రీ కృశ్చేవ్ తొలగించబడినట్లు ప్రెవ్దా వేడు సూచించింది.

ఈ లోగా ఆయన ఉపన్యాసాలు, ప్రకటనలుగల పుస్తకాలు మాస్కో దుకాణాల నుంచి అంతర్ధానమయ్యాయి.

యుక్రెయిన్ విమోచనం 20 వ వార్షికోత్సవ సందర్భంగా ప్రెవ్దా వేడు ప్రచురించిన ఒక వ్యాసంలో శ్రీ కృశ్చేవ్‌పేరు కనిపించలేదు. యుక్రెయిన్ యుద్ధంలో ప్రధానపాత్ర వహించిన వారిలో ఆయన ఒకరని ఇటీవల కొన్ని రోజులక్రితం వరకూ కూడా వార్తాపత్రికల వ్యాసాలు ప్రముఖంగా పేర్కొనేవి.

శాంతి, సామ్యవాదం, సమైక్యతలకు సంబంధించిన సమస్యలను గూర్చి చర్చించేందుకు "అన్నిదేశాల కమ్యూనిస్టుపార్టీల" అంతర్జాతీయ మహాసభను ఏర్పాటు చేసేందుకు చేసుకున్న పథకాన్ని కొనసాగించాలని క్రెమ్లిన్ నూతన నాయకులు వాంఛిస్తున్నట్లు ప్రెవ్దా సూచించింది.

చైనా-సోవియట్ వివాదాన్ని చర్చించేందుకు వచ్చే వేసవిలో ఈ మహాసభను ఏర్పాటు చెయ్యాలని అందులో శ్రీ కృశ్చేవ్ ప్రతిపాదించారు. ఆ మహాసభను తాము బహిష్కరించగలమని పెకింగ్ నాయకులు పేర్కొన్నారు.

శ్రీ కృశ్చేవ్ తొలగింపు ఫలితంగా మాస్కో-పెకింగ్ తగాదా ఉపశమించే అవకాశాలు ఇప్పుడు బాగా కనిపిస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే ఫ్రెంచి ఇటాలియన్ పార్టీలు, కమ్యూనిస్టు కూటమిలో చైనా సంబంధాల పై ఈ వారంలోచేసిన ప్రకటనలలోని భాగాలకు ప్రెవ్దా లోపల పుటలలో ఒక అరపుట ప్రత్యేకించటం గమనార్హం. ఈ ప్రకటనలు పెకింగ్‌ను నిశితంగా విమర్శించాయి. వీటిని ప్రెవ్దా కొన్నిరోజులాగాపాటు నిల్పివేసి, ఇప్పుడు ప్రచురించింది.

ప్రెవ్దా తన 1700 వదాల సంపాదకీయంలో శ్రీ కృశ్చేవ్‌పేరు ఎత్తకపోయినా, దారితప్పిన విధానానికి అయన బాధ్యులనీ, సమష్టినాయకత్వం మాత్రాన్ని ఆయన పాటించలేక పోయారనీ, పరోక్షంగా సూచించింది. కొత్తరకం వ్యక్తి ఆరాధనను ప్రోత్సహించారన్న ఆరోపణ ఆయనమీదవచ్చి ఉండవచ్చునని కూడా అది సూచించింది. శ్రీ కృశ్చేవ్, స్టాలిన్‌మీద కురిపించిన "వేరం" కూడా ఇదే.

సోవియట్ విధానానికి గత ఎనిమిదినంవత్సరాలలో తీసుకొనబడిన నిర్ణయాలే ప్రతిపదికగా ఉండగలవని ప్రెవ్దా తెలియజేసింది.

రష్యా విదేశాంగ విధానం మారదు
టిటో ఆశాభావం

బెల్గ్రేడ్, అక్టోబర్ 16: ప్రభుత్వంలో వచ్చిన మార్పులవల్ల రష్యా విదేశాంగవిధానం మారుతుందని తాము అనుకోవటంలేదని వేడు సోవియట్‌లో యుగోస్లావ్ అధ్యక్షుడు టిటో అన్నట్లు వార్తాసంస్థ "టాంజుగ్" వ్రాసింది.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, టిటో తనకు వివరాలతోకూడిన వర్తమాన మేదీ రాలేదని, అందువల్ల ఈ పరిస్థితిని గూర్చి వ్యాఖ్యానించేదికేదని చెప్పారు. "నేను ఆశావాదిని. రష్యా విదేశాంగవిధానంలో ఎటువంటిమార్పు వుండదని నేను భావిస్తున్నాను" అని ఆయన అన్నారు.

కోసిజిన్ సమర్థుడు:
విల్సన్ వ్యాఖ్య

లండన్, అక్టోబరు 16: బ్రిటిష్ నూతన ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ ఈమార్పుపై టెలివిజన్‌లో వ్యాఖ్యానిస్తూ "కోసిజిన్ నాకు బాగాతెలుసు. చాలాకాలకు మనిషి. సమర్థుడు, నేర్పరికూడా" అని చెప్పారు.

"ఆరోగ్య కారణాలవల్ల అయన పదవి విరమణజరిగితే మనకు విచారమే. కాని ఏదయినా క్రెమ్లిన్ కుట్రలవల్ల లేదా వోటు బలం ద్వారా ఆయన పదవీచ్యుతుడయితే మనం ఇంకా విషయాలు తెలుసుకోవాలి" అని సూచించారు.

వాషింగ్టన్‌లో నివుణులు కృశ్చేవ్‌రాజీనామా వల్ల రష్యా విధానాలు మారవనే భావిస్తున్నారు. చైనాలో విభేదాలు తగాదాకు దీనితో సంబంధం వుండదనే వారి అభిప్రాయంగా వున్నది. అధికార అమెరికన్ వర్గాలవారు కృశ్చేవ్ స్వచ్ఛందంగా రాజీనామాచేసి వుండదని అనుకుంటున్నారు. అనారోగ్యకారణాలలో పాటు, పైనికవ్యూహాలు, అర్థికమయిన కేటాయింపులు, అంతర్జాతీయ కాంగ్రెసు, వగైరా గురించి నాయకులలో విభేదాలుకూడా కారణమై వుండవచ్చని భావిస్తున్నారు.

విదేశాంగవిధానానికి సంబంధించినంతవరకూ "శాంతి, అంతర్జాతీయ భద్రతల కోసం పోరాటం సాగించటం", అణ్వస్త్రయుద్ధ ప్రమాదాన్ని నివారించటం, సమాలోచనల ద్వారా అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి ప్రయత్నించటం. "అన్ని దేశాలతో సంబంధాలను అభివృద్ధిపరచుకొనటం" పార్టీ నిర్ణయించుకున్న పంథా అని పేర్కొన్నది.

కృశ్చేవ్‌కు గృహనిర్బంధం

శ్రీ కృశ్చేవ్ ఎక్కడ ఉన్నదో తెలియలేదు. అది అతిరహస్యమైన విషయంగా దాచుతున్నారు. ఆయన రాజధాని నగరంలో నే ఎక్కడో ఒకచోట, గృహనిర్బంధంలో ఉన్నట్లు పదంతులు వ్యాపించాయిగాని, అవి ధృవపడలేదు.

సింహళ భారతీయ సమస్య
శాస్త్రి, సిరిమావో మొత్తం 8 సార్లు చర్చలు జరిపే సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 17: సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే అధికారహోదాలో భారత పర్యటనకు వచ్చినప్పుడు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఆమె సింహళ భారతీయుల సమస్యపై ఎనిమిది సార్లు వేర్వేరు సమావేశాల్లో చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.

శ్రీమతి సిరిమావో అక్టోబరు 22 వ తేదీ దయం ఇక్కడకు వస్తారు. 28 వ తేదీన ఆమె న్యూఢిల్లీని విడిచిపెడ్తారు. సర్వలాంఛనాలతో ఆమెకు స్వాగతం యివ్వబడుతుంది.

న్యూఢిల్లీ వచ్చిన రోజున శ్రీమతి సిరిమావో శ్రీ శాస్త్రిని కలుసుకుంటారు. సాయంత్రం శ్రీ శాస్త్రి ఆమెను కలుసుకుంటారు. ఆరోజునే శ్రీ శాస్త్రి ఆమె గౌరవార్థం విందుచేస్తారు.

అక్టోబరు 24 వ తేదీన రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆమెకు విందుచేస్తారు.

భారత, సింహళ ప్రధానులు రోజుకు రెండు సార్లు చర్చలు జరుపుతారు. సింహళ ప్రధానికి ఈ చర్చల్లో ఒక ఉన్నతాధికార బృందం సాయపడుతుందని ఇక్కడ అధ్యమైన సమాచారంవల్ల తెలుస్తున్నది.

సింహళ ప్రధాని రాకకుముందు అక్టోబరు 19 వ తేదీన సింహళ ప్రతినిధి వర్గ మొకటి మద్రాసు చేరుకుంటుంది.

దసరాఊరేగింపులో కొట్లాట
50 మందికి గాయాలు

మాంఛీర్, అక్టోబర్ 17: ఈఉదయం దసరా ఊరేగింపులో రెండు ప్రత్యర్థివర్గాల మధ్య కొట్లాట జరిగి రాళ్లు విసరుకొన్నందున 50 మంది గాయపడ్డారు. ఇందులో నద్దరు పోలీసులు కూడా ఉన్నారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

ఒకరి ఊరేగింపుకన్నా, ఒకరి ఊరేగింపు పోటీపడి ముందుకుపోవాలని ప్రయత్నించడం వల్ల ఈ కొట్లాటకు దారితీసింది.

పదిమందిని పోలీసులు అక్కడక్కడ పదిమందిని అరెస్టుచేసి మిగతావారిని తరిమివేశారు. దేవివిగ్రహాలు పడిలోడ్డుమీద పడలిపోనడంచేత, పోలీసులు స్థానికప్రజల సహాయంతో విమర్జనం చేయించారు.

పరిస్థితి ఇప్పుడు ప్రశాంతంగావుంది.

బక్షీ ప్రభృతులపై దర్యాప్తుకు రెండు మాసాల్లో సంఘం
శ్రీ సాదిక్ వెల్లడి: హైకోర్టులేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి నియామకానికి సంకల్పం

న్యూఢిల్లీ, అక్టోబరు 17: బక్షీ గులామ్ మహమ్మద్ తదితర వ్యక్తులపై చేయబడిన ఆరోపణలను దర్యాప్తు చేయటానికిగాను, నిష్పాక్షికమైన సంఘం ఒకటి, రెండు మాసాల్లో ఏర్పాటవుతుందని కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎమ్. సాదిక్ నేడిక్కడ వెల్లడించారు.

ఈ సంఘం యిచ్చే నివేదికపై ఆయా వ్యక్తులపై తదుపరి చర్య తీసుకొనబడుతుందని ఆయన అన్నారు. ఒక హైకోర్టు న్యాయమూర్తితోగాని, లేక సుప్రీంకోర్టు న్యాయమూర్తితోగాని యీ సంఘం ఏర్పాటు కావాలని తాను వాంఛిస్తున్నట్లు యిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ సాదిక్ వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్ దర్యాప్తుల చట్టంక్రింద యీ సంఘం నియమింపబడుతుందన్నారు.

ఈ సమయంలో యీ ఆరోపణలను వరుసగా పేర్కొనటానికి యిది అదనుగాని ఉచితంగాని కాదని చెపుతూ సూటిగా యీ ఆరోపణలు అవినీతికి సంబంధించినవని కాశ్మీర్ ప్రధాని తెలియజేశారు.

కొద్దిమాసాల క్రిందట షేక్‌అబ్దుల్లాను తదితరులను విడుదలచేయటానికి తన ప్రభుత్వ నిర్ణయించినప్పుడు, యీ చర్యలోని ఔచిత్యాన్ని గురించి చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు. తనవిధానం లాభదాయకం అయినట్లు కాలమే నిరూపించింది.

శాంతి భద్రతలు, అదితర సమస్యలకు సంబంధించి వంతవరకు యీ రోజున దేశంలోని అన్ని ప్రాంతాలకంటె గూడా కాశ్మీర్ ఎక్కువ ప్రశాంతంగా ఉంది.

వినోద యాత్రికుల రాకపోకలు యీ సీజన్ ఆరంభంలో కొన్ని ఆందోళన కరమైన వార్తలు మూలంగా కొంత మందగించి ఉన్నప్పటికీ సెప్టెంబర్ ఆరంభమునుంచి బాగా పెరిగాయి.

ఈ సంవత్సరం అమరనాథ్ సుదూకు వచ్చిన యాత్రికుల సంఖ్య నిరుకంటె 50 శాతం అధికం అయింది.

పంటలు గూడా బాగావండాయి. కాశ్మీర్ రైతులు చాలా సుఖంగా ఉన్నారు అని శ్రీ సాదిక్ చెప్పారు.

చైనా అణ్వస్త్ర ప్రమాదంనుంచి రక్షణ
—జాన్సన్ అభయం

వాషింగ్టన్, అక్టోబర్ 17: చైనా "శక్తికల" అణ్వస్త్రాలను తయారు చేసినప్పటికీ ఆసియాలో చైనా దురాక్రమణనో నిరోధించడానికి సహాయం అర్థిస్తే అమెరికా ముందుకు రాగలదని అధ్యక్షుడు జాన్సన్ విన్న నిక్కడ నిశ్చయం చేశారు.

పెకింగ్ విధానాలు శాంతి ఉద్యమానికి విరుద్ధమని స్పష్టమైనదనికూడా శ్రీ జాన్సన్ అన్నారు.

చైనా తొలి అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపిన మూడు గంటలలో శ్రీ జాన్సన్ టెలివిజన్‌లో మాట్లాడుతూ చైనా "వాటు సాధనాన్ని" పరీక్షార్థం ప్రేల్చినట్లు ధ్రువపడిందన్నారు.

చైనా అధికార ప్రకటనలో "ఆటంబాంబు" అని వున్నది. "బాంబు" అన్న పదాన్ని శ్రీ జాన్సన్ వాడకపోవడం గమనార్హం.

శాంతిని మరింత సుస్థిరం చేసేందుకు తాము కృషి చెయ్యగలమని సోవియట్ ప్రభుత్వం ప్రకటించినందుకు అమెరికా అధ్యక్షుడు హర్షం వ్యక్తం చేశారు.

చైనా అణుశక్తి సాధనాన్ని ప్రయోగించిన రోజుకే అమెరికా నెవాడలో భూగర్భంలో అణ్వస్త్రాన్ని పాటవ పరీక్షార్థం ప్రేల్చింది.

గోల్డ్‌వాటర్ అభిప్రాయం

ఆక్రన్ (ఓహియో), అక్టోబర్ 18: చైనా అనలు అణ్వస్త్రాన్ని తయారు చేసేందుకు, దాని ప్రయోగించే సాధనం కనిపెట్టి వాడకరికి తెచ్చేందుకు 25 సంవత్సరాలు పట్టుతుందని అమెరికా అధ్యక్షపదవికి రిపబ్లికన్ అభ్యర్థిగా పోటీ చెయ్యబోతున్న సెనెటర్ బారీ గోల్డ్‌వాటర్ నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మొన్న చైనా "అణ్వస్త్రం" ప్రయోగించినందువల్ల రేపు పెకింగ్‌నుంచి అణ్వస్త్రశీత్యాయువు రాగలదని యించనవసరంలేదని శ్రీ గోల్డ్‌వాటర్ తన ప్రకటనలో తెలియజేశారు.

చైనా చేసిన ప్రయోగం తనను కదలించలేదన్నారుకూడా.

శిక్షణకోసం భారత్‌కు జలాంతర్గామి
సరఫరాకు బ్రిటన్ సమ్మతి: చవాన్ వెల్లడి

గొరగామ్, అక్టోబరు 16: భారతీయులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా బ్రిటన్ ఒక జలాంతర్గామిని మనకు ఇవ్వడానికి మాత్రప్రాయంగా అమోదించినట్లు రక్షణమంత్రి శ్రీ చవాన్ నిన్న ఇచ్చట తెలియజేశారు. ఆ జలాంతర్గామిని సంపాయించడానికి ఇప్పుడు మంతనాలు జరుగుతున్నాయన్నారు.

300 మంది వీట్‌కాంగ్ గెరిల్లా లవధ

సైగాన్, అక్టోబర్ 18: మొన్న మూడుచోట్ల విడివిడిగా జరిగిన గెరిల్లా పోరాటాలలో 300 మంది కమ్యూనిస్టు వీట్‌కాంగ్ గెరిల్లాలు హతమైనట్లు అమెరికన్ సైనిక ప్రతినిధి ఒకరు ఇవాళ చెప్పారు.

ఏ ఉపరితలానికైనా రంగు వేయుటకు కావలసినవి ఏషియన్ పెయింట్స్.

ట్రాక్టర్ ఆయిల్ బౌండ్ వాషబుల్ డిస్టెంపర్

★ గోడలకు, కాంక్రీట్ ఇటుక-వనికి మరియు
★ ఎస్‌బెస్టస్ ఉపరితలములకు దివ్యమైనది
★ కరుగగలిగినది-అధికంగా బర్సు తక్కువ
★ సుందరమైన మాట్ ముగింపు
★ బ్రష్‌తో లేక రోలర్‌తో పూయవచ్చును

Asians AP 494 TE

"నేడు మన ప్రధాన సమస్యలలో సుస్థిరమైన, పటిష్ఠమైన నవ భారత నిర్మాణానికి ప్రజలలో ఐకమత్యాన్ని, దేశ సమైక్యతను సాధించుటకంటె ముఖ్యమైనది మరియొకటి లేదు."

లాల్ బహదూర్ శాస్త్రి
ప్రధానమంత్రి

"ఈ సమరము ఎన్నాళ్లు కొనసాగినా, ఎన్ని కష్టాలను ఎదుర్కొనవలసివచ్చినా, ఎన్ని త్యాగాలను చేయవలసి వచ్చినా, దేశ స్వాతంత్ర్యాన్ని, దేశ సమైక్యతను కాపాడితీరుతామనే మనదేశ ప్రజల దృఢ నిశ్చయాన్ని నేను పునరుద్ఘాటిస్తున్నాను.

దేశ పటిష్ఠతకు, దేశ సమైక్యానికి స్థిర నిశ్చయముతో కృషి చేస్తానని ప్రతిజ్ఞ తీసుకొంటున్నాను."

(దేశ సమైక్యతా దినమైన అక్టోబరు 20 వ తేదీనాడు తీసుకోవలసిన ప్రతిజ్ఞ)

దేశ సమైక్యతలోనే మన శక్తి ఇమిడివున్నది

DA 64/331



ఎడారిమావులకువోలె జిగేలుమనిపించే కాంతి

సాన్ఫోరైజ్డ్ ప్రింట్స్: కోల్డ్ డ్రింక్, జ్లా బర్డ్, ఎవర్ డ్రైట్, గుడ్ మైన్.
షర్టింగులు: స్టయిప్, డోబీ, చెక్స్, ప్లెయిన్.
ధోవతులు: రాజా స్పెషల్, రాణి స్పెషల్, ప్లాటినమ్, కామరాజ్.
సూటింగ్‌లు: గబర్డిన్.
వోవెన్ కలర్డ్ బుట్టాస్



ప్రింట్స్: ప్రింటెడ్ లాన్‌లు, వాయిల్స్, పాప్లిన్స్, స్క్రీన్ ప్రింట్ పార్టీస్.
లినే, బుట్టాస్‌లలో 2x2 ఫ్యాన్సీ ఫుల్ వాయిల్స్

Arvind Quality FABRICS

అరవింద్ మిల్స్ లిమిటెడ్
అహమ్మదాబాద్

SANFORIZED

రద్దీ నివారణకు అదనపు రైళ్లు

జూన్‌లో కృష్ణపై రెండవ రైలువంతెన నిర్మాణంతో సాధ్యంకాగలదని శ్రీ జె. బి. రావు సూచన

మదరాసు, అక్టోబరు 17: దక్షిణ రైల్వే మండలంలో సరుకు, ప్రయాణికుల రవాణాకు రద్దీ అధికంగాఉన్న మదరాసు—విజయవాడ సెక్షన్‌లో ప్రస్తుత పరిస్థితిని తగ్గించటానికి కృష్ణా నదిపై కొత్త రైలు వంతెన నిర్మాణం పూర్తి అయినప్పుడు, అదనపు రైళ్లను నడపటం ద్వారా ఈ రద్దీని కొంతవరకు తగ్గించటం సాధ్యం కాగలదనే భావిస్తున్నానని, భారత రైల్వే మండలి వాణిజ్య వ్యవహారాల అదనపు సభ్యుడు శ్రీ జె. బి. రావు నిన్న సాయంత్రం పార్క్‌టౌన్‌లోని దక్షిణ రైల్వే కార్యాలయం వద్ద చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ ఆఫీసు గదిలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడించారు.

గుంటూరు—విజయవాడ బ్రాడ్ గేజి మార్గాన్ని ఇటీవల రైళ్ల రాక పోకలకు తెరవబోతున్నప్పటి మదరాసు—హౌరా, మదరాసు—ఢిల్లీల మధ్యనడిచే, మెయిలు,ఎక్స్‌ప్రెస్ రైళ్లను జిల్లా కేంద్రమైన గుంటూరు స్టేషన్ ద్వారా మళ్లిస్తారా? అని 'ఆంధ్ర పత్రిక' ప్రతినిధి ప్రశ్నకు శ్రీ రావు సమాధానం చెబుతూ, ఇది పరిశీలనార్హమైన విషయమే అయినప్పటికీ ప్రస్తుతం ఆలాంటి ప్రతిపాదన ఏదీ అధికారుల పరిశీలనలో లేదన్నారు.

ప్రజల సుఖ సదుపాయాల ప్రమాణం వృద్ధి చెందిన ఈ రోజుల్లో భారత రైల్వేలు ఎన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ వాటికి విలువ లేకుండా అయిందనీ, కొన్ని కొన్ని విషయాల్లో అమెరికా, జపాన్‌లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లోకంటే భారతదేశంలోనే ఎక్కువ సౌకర్యాలు అమరి ఉన్నాయనీ, రైల్వేమండలి అదనపు సభ్యుడు తెలిపారు. ఇందుకు ఉదాహరణగా ఎర్రైన మన రైల్వే ప్లాట్‌ఫారమ్‌లను ఆయన ఉదహరించారు. కొన్ని దేశాల్లో ఈ ప్లాట్‌ఫారమ్‌లు దాదాపు నేల మట్టానికే పడిలేచుబడి ఉన్నట్లు శ్రీ రావు తెలియజేశారు. సరుకు రవాణాను ప్రస్తావించి సరుకును శీఘ్రంగా చేరవేయటానికి, నష్టాలను బాగా తగ్గించివేయటానికి గట్టి చర్యలు తీసుకోవటం ద్వారా ప్రజలు ఆశించే మేరకు అత్యుత్తమ సరఫాలో రైల్వేలు సేవచేయగలవనే దృఢంగా విశ్వసిస్తున్నానన్నారు. దూర ప్రయాణాలకు రవాణా వాహనాలు లభ్యం కాగలదన్న ఆశాభావాన్ని గూడా ఆయన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రైల్వేలు ఎన్నో చర్యలు తీసుకుంటూ ఎంతో ద్రవ్యాన్ని వెచ్చిస్తున్నాయన్నారు.

మదరాసు నగరం వెలుపల కేంద్ర గుడ్సుషెడ్‌కు బృహత్పణాళిక

మదరాసు సెంట్రల్ స్టేషన్ విస్తరణకు ఒక వైపు కాలువ, మరొకవైపు వాల్‌టాక్సు రోడ్డు అడ్డుగా ఉన్నాయనీ, సోల్డ్‌కొటార్స్ నడ్డగల గుడ్సుషెడ్ గూడా యిదే పరిస్థితిలో ఉన్నదనీ పేర్కొంటూ, నగరం వెలుపల ఒక కేంద్ర గుడ్సుషెడ్ నిర్మాణానికి బృహత్పణాళిక ఒకటి ఆలోచనలో ఉన్నట్లు శ్రీ రావు వెల్లడి చేశారు. ఈ ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నదన్నారు.

ఈ గోష్ఠికి దక్షిణరైల్వే చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. రాజగోపాలన్, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ కె. జె. చండీ ఇంకా కొందరు సీనియర్ రైల్వే ఉద్యోగులు గూడా హాజరైనారు.

మదరాసు ఎలెక్ట్రిక్ ట్రెయిన్‌లలో రద్దీ, బొగ్గు విషయంలో పోర్టుట్రస్టుకు, రైల్వేకు నడుస్తున్న వివాదము, కొచ్చిన్‌కు మదరాసునుంచి లోగో ఏర్పాటులాంటి మరి కొన్ని విషయాలను గురించి గూడా శ్రీ రావు చర్చించారు.

రంగురంగుల దీపావళికి
రమ్యమైన 'రెడీమేడ్' దుస్తులు

SAMSONS DRESSES

ముప్పది సంవత్సరాలుగా మీ ఆదరాభిమానాలను పొందిన
శాంసన్స్ డ్రెసెస్
పండుగలకు, సరికొత్త డిజైన్లకు, సరసమైన ధరలకు పేరుగాంచినవి
ఏజంట్లు :- మూర్తి & శర్మ
పాండీ బజారు, మదరాసు-17.
స్టాకిస్టులు: మోహన్ డ్రెస్ సెంటర్, ఎఫ్, మదరాసు-4.
Paramount

మీ చర్మకాంతి వికసితమగుటకు ప్రతి రోజూ వాడండి.

కేరళ సాండల్‌వుడ్ సోప్

కేరళ సోప్స్ & అయిల్స్ లిమిటెడ్
సోప్ ఇన్‌స్టిట్యూట్ విభాగము, కిళ్కోట-11
కేరళ ప్రభుత్వ సంస్థ

Sista's KSO 2017L

మద్రాసు సిటీ ఏజెంట్లు : ది నేషనల్ ప్రొడెక్ట్సు సిండికేట్, 292, తిరువత్తియూర్ హైరోడ్, మద్రాసు-21.

బెనెట్ కోల్మన్ కంపెనీ వ్యవహారాలు

చోప్రా నివేదిక వివరాలు

న్యూఢిల్లీ, అక్టో. 12: బెనెట్‌కోల్మన్ అండ్ కంపెనీ వ్యవహారాలను గూర్చి "కూలంకషమైన దర్యాప్తు" జరుపగలిగేందుకుగాను ఆ కంపెనీ డైరెక్టర్లను, జనరల్ మేనేజరు సహా కొందరు సీనియర్ ఉద్యోగులను తాత్కాలికంగా పదవులనుంచి తొలగించాలని దాని (ఆ కంపెనీ) వ్యవహారాలను గూర్చి దర్యాప్తు జరిపేందుకు కంపెనీల చట్టం క్రింద ఇన్‌స్పెక్టరుగా నియుక్తులైన శ్రీ ఎన్.పి. చోప్రా ప్రభుత్వానికి సమర్పించిన తాత్కాలిక నివేదికలో సిఫార్సు చేశారు.

ఇక్కడ కంపెనీల ట్రిబ్యునల్‌లో బెనెట్ కోల్మన్ అండ్ కంపెనికి వ్యతిరేకంగా దాఖలు చేసుకున్న దరఖాస్తుతోపాటు కేంద్ర ప్రభుత్వం సమర్పించిన సాక్ష్యాధారాలలో శ్రీ చోప్రా నివేదిక ఒకటి.

కంపెనీ నిర్వాహకులు "ప్రత్యేకించి దాని అధ్యక్షుడు, డైరెక్టర్లు నిరంతరం అక్రమ చర్యలకు పాల్పడి, కంపెనీ నిధులను స్వప్రయోజనాలకు వినియోగించుకున్నారని ఈ చర్యలు కొనసాగించినందుకు కంపెనీ అధ్యక్షుణ్ణి, డైరెక్టరను, కొందరు సీనియర్ ఉద్యోగులను కంపెనీల చట్టంలోని వివిధ సెక్షన్ల క్రింద, ఇతర చట్టాల క్రింద ప్రాసిక్యూట్ చేయవచ్చు" నని శ్రీ చోప్రా తన 55 పుటల నివేదికలో పేర్కొన్నారు.

కంపెనీ నిర్వాహకుల సహకారనిరాకరణ వైఖరివల్ల ప్రతి దశలోనూ తమ దర్యాప్తుకు అంతరాయం ఏర్పడిందని, అయినప్పటికీ (ప్రత్యేక పోలీసు విభాగంవారు ఆ కంపెనీనుంచి స్వాధీనం చేసుకున్న సత్రాలు, పుస్తకాలు ఆధారంగా, తాము ఈ నిర్ణయాలకు రాగలిగామని శ్రీ చోప్రా వెల్లడించారు. కంపెనీ సిబ్బంది కొందరు "వ్యక్తిగతంగా తమకు సష్టంకలిగే అవకాశం ఉన్నప్పటికీ" తమ ఎదుట సాక్ష్యం ఇచ్చారని తెల్పారు.

ఈ విధంగా లభ్యమైన సాక్ష్యాధారాల వల్ల శ్రీ శాంతిప్రసాద్ జైన్, తదితర డైరెక్టరులు, దిగువ మొత్తాలను అవసరించిట్లు స్పష్టంగా నిరూపితమైందని శ్రీ చోప్రా పేర్కొన్నారుః న్యూస్ ప్రింట్ రద్దీ అవసరాల వల్ల వచ్చిన రు— 17,13,625—35, చిల్లర అమ్మకాలవల్ల వచ్చినరు. 1,06,108—06, యంత్రాలు, మొదలైనవాటి అమ్మకాలవల్ల వచ్చినరు. 2,58,640—00.

ట్రిబ్యునల్ తీర్పు వచ్చేలోగా, కంపెనీ వ్యవహారాలను విచ్ఛిన్నంచేయడానికి ఒక ప్రత్యేకాధికారిని నియమించాలని ప్రభుత్వం తన దరఖాస్తులో కంపెనీల ట్రిబ్యూనల్‌ను కోరింది.

వ్యాయమూర్తి శ్రీ బి.ఎన్. గోఖలే అధ్యక్షత క్రింద పనిచేస్తున్న ఈ ట్రిబ్యూనల్ ప్రభుత్వ దరఖాస్తును అక్టోబరు 19 వ తేదీన పరిశీలిస్తుంది.

ప్రావిడెంటు ఫండ్ గృహనిర్మాణ ఋణాలు

దుర్వినియోగం దృష్ట్యా తొలి ఏర్పాట్లు చొప్పున మంజూరు

పాట్నా, అక్టోబరు 15: 'గృహ నిర్మాణ ఋణాలు బాగా దుర్వినియోగం చేయబడుతున్న దృష్ట్యా' అటువంటి ఋణాలను మంజూరు చేసే విషయంలో తొలి ఏర్పాట్లనే అనుసరించటానికి కార్మికుల ప్రావిడెంటు ఫండ్ తాలూకు కేంద్ర ధర్మ కర్తల మండలి నిర్ణయించిందని అధికారిత్యా వెల్లడైంది. ఈ ఏర్పాట్లక్రింద ఋణం తిరుచుకోటానికి 10 సంవత్సరాల సభ్యత్వం ఉండాలి. దానికి తోడు సభ్యులు ప్రావిడెంటుఫండ్ కిచ్చిన మొత్తాలు కనీసం రు 1000 వరకైనా చేరి ఉండాలి.

5 వ తేదీన జరిగిన సమావేశానికి కేంద్ర కార్మిక, ఉద్యోగశాఖ సంయుక్త కార్యదర్శి, మండలి అధ్యక్షుడు అయిన శ్రీ ఎస్. ఎస్. ఫటర్జీ అధ్యక్షత వహించారు.

మృత్యు సహాయనిధి నిర్వహణను గూర్చి పరిశీలిస్తూ వారు ఈ పథకం కొనసాగించబడాలనీ, అయితే పదవీవిరమణ వయస్సు అనంతరం పదవీ కాలం పొడిగించేటట్లయితే సౌకర్యాలను పూర్తిగా అందుకుని 55 సంవత్సరాల వయస్సు వచ్చి, తిరిగి ఉద్యోగం చేయగోరుతున్న వారికి ఈ పథకాన్ని వర్తింపజేయరాదని భావించారు.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ప్రావిడెంటు ఫండ్‌కు కార్మికులు ఇష్టపడనిన మొత్తాలను రాబట్టుకోవటానికి సంబంధించిన కేసులను తొందరగా పరిష్కరించటానికి నలుగురు సర్టిఫికేట్ ఆఫీసర్లను నియమించేందుకు మండలి అంగీకరించింది.

1964 జూలై ఆఖరు వరకు 26,828 ఫ్యాక్టరీలు, ఇతర సంస్థలకు కార్మికుల ప్రావిడెంటు ఫండ్ చట్టం వర్తింపచేయబడింది.

విజయవాడలో బియ్యం అమ్మకాలకు ఆటంకాలు

ప్రభుత్వ విధానాలలో సమన్వయం లేని ఫలితం: కంట్రోలుధర ఉల్లంఘన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, అక్టోబరు 17:

సోమవారం (19-వ తేదీ) నుంచి విజయవాడపట్టణంలో అసలు బియ్యం లభ్యంకాని పరిస్థితి ఏర్పడబోతోంది. ప్రస్తుతం తమకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న అక్కుళ్ళు బియ్యం ధర కంట్రోల్ ధరకు అధికంగా ఉన్నందున తమ చిల్లర అమ్మకం రేటు పెంచని పక్షంలో, 19-వ తేదీ నుంచి తాము బియ్యం పుచ్చుకోనేది లేదని పట్టణ చిల్లర బియ్యం వర్తకసంఘం ప్రభుత్వానికి స్పష్టంగా తెలిపింది.

ఈ పట్టణంలో బియ్యం సప్లయి పరిస్థితి చాలా విషమంగాఉంది. నగరంలో సహకార స్టోర్స్‌తో కలిపి మొత్తం 144 బియ్యం దుకాణాలు ఉన్నాయి. దుకాణానికి పదేసి బస్తాల వంతున ప్రభుత్వ గోదాన్స్‌నుంచి బియ్యం ఇస్తున్నారు. వీరు ఒక్కొక్క వ్యక్తికి 5 కిలోలకు మించకుండ బియ్యం అమ్ముతున్నారు. నేడు మార్కెట్‌లో మంచి రకాల బియ్యం లభ్యం కావడం లేదు. అందువల్ల అధిక ధరలు చెల్లించడానికి సిద్ధమయినవారు కూడ అక్కుళ్ళనే వస్తోంది. ప్రతివ్యక్తికీ ఇచ్చే పరిమాణ ప్రమాణాన్ని 5 కిలోలుగా నిర్ణయించడంలో మధ్య తరగతి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇదివరలో వీరు పావు బస్తా వంతున కొనుక్కొనేవారు. ఇప్పుడా వీలు లేదు. ప్రతిరోజూ క్యూలో నిలబడి బియ్యం కొనడం వారికి సాధ్యం కావడంలేదు. ఉద్యోగులు తమ ఆఫీసులకు శలవు పెట్టి కూడ బియ్యంకోసం కాపలా ఉండవలసి వస్తోంది.

గతంలో రోజుకు 100 బస్తాల అమ్మకాలు జరుగుతుండేవి. ఇప్పుడు 2 బస్తాలు అమ్మే దుకాణాలుకూడా ఇప్పుడు పదేసి బస్తాల వంతున ఇస్తున్నారు. పెద్ద దుకాణాలవారు తమ కాతాదారులను సంతృప్తి పరచడం దుర్భరంగాఉంది. ఈ పట్టణంలోని బియ్యం కొనుగోలుదారులలో 70% వరకు అక్కుళ్ళు, 30% మంచిరకం బియ్యాలు కొంటారని అంచనా.

ఇప్పుడు అక్కుళ్ళు కిలో 66 పైసల వంతున ధర నిర్ణయించారు. బజారులో అమ్ముతున్న మంచి బియ్యాన్ని తిరిగి మర పట్టించుకొనడానికి కిలోకు మరో అరు పైసల ఖర్చు అవుతోంది. దీనివల్ల 8 వంతు తరుగు కలుగుతోంది. దీని ధర 9 పైసలు. ఇవన్నీ కలుపుకుంటే నిజమయిన రేటుకు కిలో గిట్టుబాటుధర 81 పైసలు అవుతోంది.

కొద్దిరోజులక్రితం వరకు స్వేచ్ఛా మార్కెట్‌లో కిలో 72 పైసల వంతున మంచి అక్కుళ్ళు దొరకేవి. ఇటీవల అరుగురు చిన్న వర్తకులను అరెస్టు చేయడంతో ఈరకంగా జరిగే అక్కుళ్ళ వ్యాపారం బంద్ అయింది.

పోతా— రైస్ మిల్లులో అక్కుళ్ళు తప్ప మిగతారకాలబియ్యం అమ్మడమన్నవారు నంబర్ధి ధర కిలో 74 పైసలుగా నిర్ణయించి ఇప్పుడివి 96 పైసలకు గాని లభ్యం కావడం లేదు. అయితే వీటి రేటిల్లలు కంట్రోల్ ధరలకే ఉంటాయి. ప్రజలు అవసరం కొద్దీ అదే విధంగా తీసికొంటున్నారు.

ఈ పట్టణంలోని మిల్లులు 99% బియ్యాన్ని ఎగుమతి చేయడమేకాని చిల్లరగా అమ్మే పద్ధతి లేదు. ఇప్పుడు చిల్లర అమ్మకాలు యిచ్చారు.

నేడు ప్రభుత్వ గిడ్డంగులనుంచి వర్తకులకు జిల్లా అధికారులు అక్కుళ్ళు సరఫరా చేస్తున్నారు. వీటిని క్వింటాల్‌కు రు 66—17 వంతున వర్తకులకు ఇస్తున్నారట. అసలు ఆహారధాన్యాల కంట్రోల్ ఉత్తర్వు ప్రకారం చిల్లర వర్తకులకు ఈ క్వింటాల్ రు. 64 కు అమ్మాలి. వాటిని వారు రు 66 కు అమ్మాలి. కాని ఇప్పుడు తన నిర్ణీత ధరను ప్రభుత్వమే అతిక్రమిస్తోందన్నమాట. ఈ విధంగా చేస్తున్నందున కలుగుతున్న ఇబ్బందులను వర్తక సంఘం జిల్లా అధికారులకు, సివిల్ సప్లయిస్ కమిషనరుకు తెలియజేసింది. ఈ ఏర్పాటు వల్ల క్వింటాల్‌కు తమకు రు. 2.96 పైసలు నష్టం వస్తోందనీ, అందువల్ల చిల్లర ధర పెంచడంగాని, కంట్రోల్ ధరప్రకారం రు. 64 కు తమకు బియ్యాన్ని సరఫరా చేయడంగాని చేయమని వీరు కోరారు. ఇటీవల ఇక్కడ జరిగిన కలెక్టర్ల సమావేశం తర్వాత, ఈ చిల్లర ధర కిలో 68 పైసలకు తెలియజేసినట్లు తెలిసింది.

కంట్రోల్ ధర జిల్లాకంటే టిక్కీకే విధంగా నిర్ణయించడం వల్ల పట్టణవాసులకు కొన్ని ఇబ్బందులు కలుగుతున్నాయి. విజయవాడలోగాని కృష్ణా జిల్లాలో ఇతర ప్రాంతాలలో గాని క్వింటాల్ రోకు ధర రు. 64. ఈ పట్టణంలోని మిల్లులవారు పూర్తిగా ఎగుమతులు చేస్తుంటారు. అందువల్ల వర్తకులు పల్లెలలోని మిల్లుల పై తమ బియ్యానికి ఆధారపడవలసి ఉంది. ఇందువల్ల వర్తకులు రవాణా చార్జీలను బస్తాకు రెండు రూపాయలు అదనంగా భరించవలసి వస్తున్నది. దీని వల్ల వర్తకులకు కట్టుబాటు ధర రు. 66 అవుతోంది. వీరు కంట్రోల్ ధర ప్రకారం రు. 66 కే అమ్మాలి. ఈ రవాణా చార్జీలు కాకుండ బస్తాకు రు 2 లు లాభం ఇచ్చి, గ్రామీణ మిల్లులనుంచి ధాన్యం బియ్యాలను కొనుక్కునేందుకు తమకు అనుమతి ఇస్తే, ఈ పట్టణంలో బియ్యానికి ఎలాంటి కొరతా లేకుండ అమ్మగలమని వర్తక సంఘం వారు అంటున్నారు. కాని గ్రామాలలోని మిల్లులలో నిల్వలను కొన్నిటిని హైదరాబాదుకు పంపారు. అయినప్పటికీ అక్కడ నిల్వలు బాగా ఉన్నాయనీ ఆ మిల్లర్లు తమ నిల్వలను వెంటనే అమ్మకానికి పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని, అందుచేత తమకు పర్మిట్లు ఇవ్వవలసిందనీ ఈ పట్టణ వర్తక సంఘం రెవెన్యూ బోర్డు మొదటి సభ్యుడు శ్రీ ఎం.టి. రాజను, సివిల్ సప్లయిస్ కమిషనరు శ్రీ శ్రీవాస్‌ను కోరారు.

ప్రస్తుత పరిస్థితి ప్రకారం తాము సప్లయికి అమ్మడమని వస్తున్నదని, ఈ విధంగా అప్పుడే తాము పదిరోజులకు పైగా ఖరీదించామని, అందువల్ల ధరను పెంచడం గాని, కంట్రోల్ ధరకు తమకు బియ్యం ఇవ్వడం గాని జరగని పక్షంలో వచ్చే వారంనుంచి తాము మిల్లులనుంచి బియ్యం తెచ్చేది లేదని వర్తక సంఘం స్పష్టంగా తెలియజేసింది.

ఈ పట్టణంలోని సహకార సంఘాలు ప్రభుత్వం ఇస్తున్నబియ్యాన్ని పుచ్చుకోకుండా పోయే నిరాకరణ చేస్తున్నాయని కూడా వర్తకసంఘం విమర్శిస్తోంది. వీరు గుడివాడలోని సహకార మిల్లులనుంచి తెచ్చిన బియ్యం అమ్ముతున్నారు. అదేయినా కంట్రోల్ ధర వన్నా 3 లేదా4 పైసలు ఎక్కువగానే అమ్ముతున్నారట. సహకారసంఘం వారుడం వల్ల సష్టం వచ్చే వ్యాపారం చేయనవసరం లేదని ప్రభుత్వ గోడౌన్స్‌నుంచి బియ్యం తీసుకోవడం లేదనీ, గుడివాడనుంచి తెచ్చిన బియ్యం తమకు కిట్టుబాటు ధరకుతప్ప అక్కుళ్ళకు అమ్మడం కుదరదనీ ఆ సంఘ నిర్వాహకులలో ప్రధానమైనవారే అన్నారనీ, ఈ పరిస్థితిలో తామే ఎందుకు నష్టపడి వ్యాపారం చేయాలనీ వర్తకసంఘ ప్రతినిధి అన్నారు.

వారం అంటే 6 రోజులే నా?

బియ్యం సరఫరాకు సంబంధించినంత వరకు అధికారులకు వారం అంటే ఆరు రోజులే లెక్కగా కనిపిస్తున్నట్లు తోస్తుంది. చిల్లర వర్తకులకు వారం రోజులకు— అంటే ఆరు దినాలకు బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ఏడవరోజు దుకాణానికి శలవు అన్నమాట. దుకాణానికలుంటే శలవు కావచ్చు కాని ప్రజలు తిండి తినడం తప్పదుకదా! ఆదివారం శలవు అని శనివారంనాడు తలకు పది కిలోల వంతున ఇస్తున్నారంటే జరిగేదేమి? అందువల్ల ప్రజలు వారం ఆఖరున మరీ బాధపడవలసి వస్తోంది.

ఇప్పుడు దుకాణానికి ఇస్తున్న బియ్యం పడయంపూట అమ్మకం అయిపోతున్నాయి. ప్రస్తుతం అధికారులు పట్టణంలో నిత్యావసరాలకి రోజుకు 1500 బస్తాలు బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. కిలో 4 గురికి వంతున పట్టణంలోని 2 లక్షల జనాభాకు 50 వేల ఇతర ప్రాంతులనుంచి వచ్చే వారికి కలిపి 1500 బస్తాలు సరిపోతాయని అధికారుల అంచనా. ఇది నిజమే—కాని చుట్టుప్రక్కలఉన్న పటమట, పమిత్యాలంపాడు, గొల్లపూడి, తాడేపల్లి మున్నగు గ్రామాలలోనివారు 90% వరకు బియ్యాన్ని ఇక్కడినుంచే తీసుకు వెడతారు. వీరుకాక వీటికి అవతలిగట్టున ఉన్న ఉండవల్లి మున్నగు గ్రామాలనుంచి కూరగాయలు, పాలుతెచ్చే వారు విజయవాడనుంచే బియ్యం తీసుకు వెడతారు. వీరందరినీ లెక్కకడితే ఈ పట్టణానికి రోజుకు 2500 బస్తాలు కావాలని సర్వత సంఘం తెలియజేస్తోంది. ఇతర గ్రామాలవారికి ఈ పట్టణంలో బియ్యం అమ్మరాదని అధికారుల ఉత్తర్వు. కాని క్యూలో నిలబడినవారిలో ఇతర గ్రామాలవారిని గుర్తించడం ఎవరితరమూకాదుకదా!

ప్రస్తుత విధానంవల్ల ప్రజలకు బియ్యం లభ్యంకావడంలేదుసరికదా, ప్రతి దుకాణంలోనూ 7 లేదా 8 మంది నిరుద్యోగులు అయ్యారు. మచుటూరివారికి పనులులేవు. గుమస్తాలను తీసివేశారు. ఈవిధంగా 25 మంది నిరుద్యోగులయిన దుకాణాలు కూడా ఉన్నాయి.

ప్రభుత్వ కంట్రోల్ ధరలో మరో లోపం కూడా కనిపిస్తున్నది. పేదవారికి, మధ్య తరగతివారికి సహాయం చేయాలని ప్రభుత్వ ఉద్దేశంగదా! అక్కుళ్ళు ఇదివరలో బస్తా రు. 60 లు అమ్మేది. దీని ధరను రు. 66 గా నిర్ణయించారు. అంటే రు. 6 లు పెంచారు. దాని ధనికులు ఉపయోగించే బియ్యం ధరను తగ్గించారు. ఇదివరలో పిడిఎస్ క్వింటాల్ రు. 85 ధర ఉండేది. ఇప్పుడు దీని ధర రు. 73 గా నిర్ణయించారు. ఈ రీతిని ప్రజలలో అధికభాగం వారు ఉపయోగించే బియ్యం ధరను వెచ్చించి వేరే రకాల ధరలను తగ్గించడం కూడా నివారుకు గురిఅవుతోంది.

ఈ పరిస్థితి తొలగడానికి అక్కుళ్ళకు కంట్రోల్ ధరలను నిర్ణయించి, తక్కిన వేలిమి రకాలను స్వేచ్ఛా వ్యాపారానికి వదిలివేయడం బాగుంటుందని కొందరి ప్రముఖుల భావంగా ఉంది.

దంపుడుబియ్యాన్ని మిల్లు ధరకే అమ్మాలట

దంపుడు బియ్యాన్ని కూడ మిల్లు బియ్యం ధరలకే అమ్మాలని అధికారులు తెలియజేసినట్లు తెలుస్తోంది. దంపు కూలి బస్తాకు రు. 9 లు చెల్లించవలసిఉండగా, మర బియ్యానికి ఒక రూపాయి ఖర్చులవుతుంది. నూకలుపోను 2 బస్తాలకు 1 బస్తా బియ్యం తయారు ఔతాయి—దంపుడురకం. దంపుడుబియ్యం పరిశ్రమను కుటీర పరిశ్రమగా ప్రభుత్వం ప్రోత్సహిస్తూ, పరిశ్రమను మిల్లు పరిశ్రమతో సమానంగా అందివ్వాలనడం సమంజసంకాదు. ఈ ఉత్తర్వు వల్ల పట్టణంలోని దంపుడు బియ్యం దుకాణాలు పూర్తిగా మూత పడుతున్నాయి.

మైదా, రవ్వ పరిస్థితి

ఇరవై రోజులక్రితం 30 కోట్లకు మైదా, రవ్వ ఒక్కొక్కరకం రెండేసి బస్తాల వంతున అధికారులు సరఫరా చేశారు. కాని ఇంతవరకు చిల్లర ధరను అధికారులు నిర్ణయించలేదు. ఇవి పాడయిపోతున్నందున వాటిని కొనుగోలు ధరకే వర్తకులు అమ్మివేస్తున్నారు.

ఎరువుల సరఫరా, పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎరువులు సకాలంలో రైతులకు పంపిణీ చేయబడేట్లు చూచేందుకుగాను జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్తు చేర్మన్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, కడపజిల్లా కో—ఆపరేటివ్‌మార్కెటింగ్‌సొసైటీలభ్యర్థులు సహకార సంఘాల డివ్యూటీ రిజిస్ట్రార్ గార్లతో ఒక సంఘమును ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వమును కోరుతూ జిల్లా పరిషత్తు సమావేశము మరొక తీర్మానము నామోదించింది.

ప్రొద్దుటూరు పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. చంద్రా వోబులరెడ్డి, రాజంపేట సమితి అధ్యక్షుడు శ్రీ పి. వెంకటరెడ్డి, శ్రీ వి. విజయరామరాజు (ఎం. ఎల్. సి.) శ్రీ ఆర్. నారాయణరెడ్డి (ఎం. ఎల్. ఏ.) శ్రీ సి. బాలిరెడ్డి (ఎం. ఎల్. సి.) బద్వేల్ పంచాయతి సమితి అధ్యక్షుడు (శ్రీ బి. రామారెడ్డి తదితర జిల్లా పరిషత్తు సభ్యులు కడప జిల్లాలో అపార పరిస్థితిని గూర్చి కలెక్టరు శ్రీ వి. సుందరేశన్ గారితో చర్చించారు.

చౌకడిపోలు తెరచి బియ్యం గోధుమలు సరఫరా చెయ్యాలి

కడపజిల్లా పరిషత్ తీర్మానం: జిల్లానుండి ఎగుమతులను నిషేధించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

కడప, అక్టోబరు 17: కడపజిల్లానుండి ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు వడ్లు, బియ్యం ఎగుమతిని నిషేధించాలని, జిల్లాలో ముఖ్యమైన కేంద్రాలలో చౌక దుకాణాలను తెరవడానికు సత్వర చర్యలు తీసుకోబడేట్లు చూడాలని, కొత్త పంట మార్కెట్‌కు వచ్చే వరకు, కేంద్ర గిడ్డంగులనుండి గోధుమలు, బియ్యం తగినంతగా అన్ని చౌక దుకాణాలకు సరఫరా జరిగేట్లు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కడపజిల్లా పరిషత్తు సమావేశం తీర్మానించింది.

ఈనెల 9 వ తేదీన జరిగిన ఈ సమావేశానికి చేర్మన్ శ్రీ డి. నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లాలో విపరీతంగా నెలగొనియున్న బియ్యం, వడ్లు ధరల సమస్యపై, ప్రస్తుతమున్న మార్కెట్ ధరలను తగ్గించేందుకు వీలుగా ఉత్పత్తిదారులు, వ్యాపారులు దగ్గరున్న మిగులు నిల్వలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు స్వాధీనము చేసుకోవడానికి అవసరమైన అన్ని అధికారాలను కలెక్టరుకు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని పై తీర్మానములో కోరడమైనది.

దినఫలం

19-10-1964 సోమవారం

[శక సం॥ 1886 ఆశ్వినమాసం 27]

మేషం :

(అశ్వి, భర, కృ 1 పా)

ఈ దినం బాగా ఉండదు. వృత్తి వ్యాపారాల్లో మీరు వూహించని చికాకులు రావచ్చును. సూటిగా వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. భరణి నక్షత్ర జాతకులు మిక్కిలి జాగ్రత్తగా ఉండడం అవసరం.

వృషభం :

(కృ 2,3,4 పా, రోహి, మృ 1, 2పా)

ఈ దినం అన్నివిధాలా అనుకూలంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన వార్తలు వింటారు. రావలసిన డబ్బు అందగల సూచనలు ఉన్నాయి. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలినవారి కంటే బాగుంటుంది.

మిథునం :

(మృ 3,4పా, ఆర్ద్ర, పున 1,2,3పా)

ఈ దినం బాగానే ఉండవచ్చును. కుటుంబ సంతోషం లభిస్తుంది. ఉద్యోగంలో పై అధికారుల ఆదరణ, అభిమానం లభిస్తాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు బాలా బాగుంటుంది.

కర్కాటకం :

(పున 4 పా, పుష్య, ఆశ్లే)

ఈ దినం నిన్నటికంటే బాగా ఉంటుంది. వృత్తివ్యాపారాల్లో మీ ఆలోచనలు ఫలిస్తాయి. కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులుగా లేకుండా సాగుతాయి. పుష్య మీ నక్షత్ర జాతకులకు అంత బాగా ఉండదు.

సింహం :

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈ దినం బాగా ఉండదు. ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోకూడ వ్యతిరేకత రావచ్చును. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. పుబ్బా నక్షత్ర జాతకులకు చాలా జాగ్రత్తగా ఉండడం మంచిది.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ఈ దినం సామాన్యంగా ఉంటుంది. మీ కార్యక్రమాలు పూర్తికాగలవుకాని పాటి వారితో భేదాభిప్రాయాలు రావచ్చును. పుణ్యకార్యాలు చేస్తారు. ఉత్తరా నక్షత్ర జాతకులకు బాగా ఉంటుంది.

తులా :

(చిత్త 3,4పా, స్వాతి, విశా 1,2,3పా)

ఈ దినం అంతబాగా ఉండదు. వృత్తి వ్యాపారాల్లో మీరు మోసపోయే ప్రమాదం ఉన్నది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. స్వాతి నక్షత్ర జాతకులకు బాగా ఉండదు.

వృశ్చికం :

(విశా 4 పా, అనూ, జ్యే)

ఈ దినం అనుకూలంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. అనూరాధా నక్షత్ర జాతకులకు అంత బాగా ఉండకపోవచ్చును.

ధనుస్సు :

(మూల, పూ షా, ఉషా 1 పా)

ఈ దినం బాగానే ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన వ్యయం జరుగవచ్చును. పూర్వాషాడ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)

ఈ దినం సాధారణంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో సమస్యలు మామూలు

రష్యా కొత్తనాయకులకు భారత్ శుభాకాంక్షలు

స్నేహానుబంధం దృఢతరం కాగలదని విశ్వాసం

న్యూఢిల్లీ, అక్టోబరు 16: సోవియట్ యూనియన్ కొత్త నాయకత్వం క్రింద ఉభయదేశాల మధ్య స్నేహానుబంధాలు కొనసాగి, దృఢం కాగలవని ఆశిస్తున్నట్లు భారత ప్రభుత్వం నేడు పేర్కొంటింది.

విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ఇట్లా అన్నారు: సోవియట్ ప్రజానీకానికీ, ప్రపంచ శాంతికీ సేవచేయటంలో తమమీదుల బృహత్తర బాధ్యతల నిర్వహణలో సోవియట్ కొత్త నాయకులకు సకల విజయాలూ కలగాలని భారతదేశం ఆశిస్తున్నది.

శ్రీ కృష్ణేవ్ ఆరోగ్యంవల్ల, మంత్రిమండలి అధ్యక్షుడుగా భారమైన బాధ్యతలను 'జ శీర్వర్తించలేకపోతున్నందుకు భారత ప్రభుత్వం విచారిస్తున్నది.

గడచిన కొద్ది సంవత్సరాలలో ఈ ఉభయ దేశాలమధ్య సంబంధాలు చాలా సన్నిహితమైనాయి. సోవియట్ యూనియన్‌తో తనకు గల స్నేహానుబంధాలకు భారతదేశం ఎంతో విలువినిస్తున్నది. కొత్త నాయకత్వం క్రింద ఇవి కొనసాగి దృఢతరం కాగలవని ఆశిస్తున్నది. రష్యా అధ్యక్షుడు మికోయాన్, ప్రధాని కోసిగిన్, పార్టీ ప్రథమ కార్యదర్శి బ్రెజ్నేవ్ అంతా మనదేశం వచ్చినవారే. మన నాయకులకు బాగా తెలిసిన వారే. రెండుదేశాలమధ్య స్నేహ సంబంధాలు, ఆర్థిక సహకారం పెంపొందటంలో వీరంతా ప్రముఖపాత్ర వహించివున్నారు.

సోవియట్ యూనియన్ ప్రధాని నికితా క్రుశ్చేవ్ యుక్త వయస్సు వందనంలో శ్రీ కోసిగిన్‌ను అభినందిస్తూ భారత ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ఒక సందేశం పంపారు.

శ్రీ కృష్ణేవ్ పదవి విరమణంతోగల రాజకీయ అంతరార్థాన్ని గురించి ఇప్పుడు ఏమి చెప్పినా తొందరపడి చెప్పినట్లే అవుతుందని శ్రీ కృష్ణమేనన్ అన్నారు. శ్రీ కృష్ణేవ్ నమస్త్రి నాయకత్వాన్ని తీసుకువచ్చారు. ఆయన పదవీవిరమణ తదనంతరం పరిస్థితి ఆ సమష్టి నాయకత్వ విజయానికి ప్రబల నిదర్శనాలు. భవిష్యత్తు సంగతి ఎట్లా వున్నప్పటికీ రష్యా ప్రగతికేకాక సకలవిధాల నిర్మాణానికీ ప్రపంచ శాంతికీ గతంలో ఆయన చేసిన కృషి గణనీయమైనదీ, చిరస్థాయిగా నిలుస్తుంది.

శ్రీ బ్రెజ్నేవ్ శ్రీ కోసిగిన్‌కూడా శ్రీ కృష్ణేవ్‌వలెనే మనదేశం వచ్చినవారే. ముందు మీరు జరిగేది చేసిచూడాలి అని శ్రీ మీనన్ అన్నారు.

వామపక్ష కమ్యూనిస్టు నాయకులు పంబూద్రిపాద్, ఎ. కె. గోపాలన్ కృష్ణేవ్ రాజీనామా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో ఐకమత్యానికి దారి తీస్తుందేమో చేసి చూడాలన్నారు.

కృష్ణేవ్ ప్రసాదించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు

తీసివేయడం అసాధ్యం: మాస్కో పరిశీలకుల బాధం

బొంబాయి, అక్టోబరు 16: రష్యన్ ప్రజలకు కృష్ణేవ్ ప్రసాదించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సమష్టి నాయకత్వ సిద్ధాంతాన్ని తొలగించడం ఒక రష్యాలో ఎవరికి సాధ్యంకాదని మాస్కోలోని పరిశీలకులు భావిస్తున్నట్లు గత రాత్రి మాస్కో నుంచి తిరిగివచ్చిన పి. టి. ఐ. విశేషకారు శ్రీ పి. రఘువన్ వ్రాస్తున్నారు. ఇంకా ఇలా వివరించాడు:

"అనగా పదవీవిరమణ చేస్తాడని కృష్ణేవ్ కొన్నాళ్లుగా ఆలోచిస్తున్నట్లు తెలిసింది. విరుడు జూన్‌లోనే శ్రీ కృష్ణేవ్ ఒక ప్రకటనలో తమకు బైటిల్ కాలక్షేపం సమయం వస్తున్నదని, అందుకని తాము విరమించుకుని ఒక యువకునికి పదవిని కట్టబెట్టదలచామని తెలిపివున్నారు. ఆరోగ్యంగా వున్నందున పదవీవిరమణ గావించమని ఆయన కుటుంబీకులు ముఖ్యంగా భార్య శ్రీమతి నీనా కూడా వత్తిడిచేస్తూ వచ్చారు.

గతనెలలో భారతీయ విలేకరులు "మీ భారత్ సందర్శన ఎప్పుడు?" అని అడిగితే అడుగుగా, "దానికి జవాబు జ్యోతిష్కుడే తప్ప జిప్సీయోచెప్పాల్సిందే" అన్నారు. ఇంకో సందర్భంలో మళ్ళీ ఇదే ప్రశ్న గట్టిగా వేయగా, "అయితే నేను ఎప్పుడు చెప్పలేను" అని జవాబిచ్చారు.

ఇప్పటి మార్పులకు ఇది ఒక సూచనగా భావించవచ్చు. ఈ ఒక్క ప్రశ్న మినహా తతమా అంతర్జాతీయ అంశాలపై వేసిన ప్రశ్నలకు అయన తమ సహజమైన దక్కార్కరం, హాస్యం, జాడించి విస్పష్టంగా మక్కుసూటిగా జవాబిచ్చారు.

సోవియట్ అధినేతగా శ్రీ కృష్ణేవ్ చైనాలో జరిగిన కార్యక్రమం నిర్విఘ్నంగా పుండేది. ఒక వైపు అధికార వ్యవహారాలు, మరోవైపు విదేశీ ప్రతినిధి వర్గాలను కలుసుకోవడం, ఈవిధంగా "సమష్టి నాయకత్వ" నిర్మాణంగారిపై ఉంచిన భారం చాలా ఎక్కువైనది.

[illegible] నలభై కొంతవిశ్రాంతి తీసుకోడానికి గనిచేస్తూనే వచ్చారు. [illegible] విడుదల్ వాయుకదుడుకూడా [illegible] ప్రాంతాలలోని క్షేత్రాలను, [illegible] ప్రయాణం స పర్యటించి ని [illegible] కోలేదు.

[illegible] లో అమలుచేసిన మార్పులను అయన సమర్థించారు. స్టాలిన్ వ్యక్తి ఆరాధనకాలపు దోషాలను బయటపెట్టినా కూడా అయనకు అంతగానే గౌరవమిచ్చారు.

ప్రతిపక్షం పరాంపై ప్రధానాయకులు జైళ్ళపాలు సోవియట్ నాయకులలో బ్యూరో బలపడడానికి బోలెడు మిస్సయిందని మాస్కోలోని పరిశీలకులభావం. అటు ఇటీలు క్రుశ్చేవ్ వైపు నాయకులపై బహిరంగ విమర్శలు నిరమించుకున్నారు. మిస్టర్ ఎంటి ఇతను అధ్యక్షుకులు ప్రవాసం నిశితంగా విమర్శిస్తూ వచ్చారు.

విమయిత్ స్టాలిన్ కాలపు వ్యక్తి గారాలు భయానకఫలితాలు పవిచూపిన శ్రీ క్రుశ్చేవ్ సమిష్టి నాయకత్వసిద్ధాంతానికిరవ్యలో బలపడుతూ పునాదివేసి తీర్చిని తెచ్చుకున్నారు. నాయకత్వపు మార్పు కన్పిస్తు ప్రశాంతంగానే జరగింది. ఇన్నాళ్ళూ సోవియట్ ప్రజలు స్వేచ్ఛా నాయువులు పీల్చారు. ఇనుమంటి విమార్పులు జరిగినా ఇలాగే ప్రశాంతంగా జరుగుతాయని భావించవచ్చు. రష్యా యువజనులు, యువ నాయకులు ఇన్నాళ్ళూ అనుభవించిన స్వాతంత్ర్యాన్ని ఇక ఏ క్రొత్తనాయకత్వమూ కూడా తీసివేయజాలదని మాస్కోలోని పరిశీలకులు భావిస్తున్నారు. గౌరవనుయిన మానవతావాదం, శాంతివాద సిద్ధాంత, పౌరుల హక్కులు, వీటి విషయంలో క్రుశ్చేవ్ తెచ్చిన ఉదారకరమయిన మార్పులను ప్రజలెంతో అభిమానిస్తున్నారు.

ఒక ఉదా: ఆర్మీనియన్లు తమ రష్యన్ నాయకులపై వ్యంగ్యవిమర్శలు చేయడంలో వేర్పరులు. ఒకసారి నేను ఆర్మీనియా రాజధాని వెళ్లాను. ఒక పౌరుడు నాతో ఇలా అన్నాడు:

'చూశారా, ఆ ఎత్తయిన పర్వతం. దానిపై స్టాలిన్ ప్రతిమ వుండేది. నగరానికి నీడనిచ్చేటంతటి పెద్దప్రతిమ. దానిని తొలగించటం జరిగింది. కాని శ్రీ క్రుశ్చేవ్ కు ధీర్వరచిన ఈ శాశ్వత స్మారక చిహ్నాలను ఎవరూ తొలగించలేరు' అంటూ ఒక మూలన భవనసిర్మాణాన్నైపు చూపెట్టాడు. అందులో వందలాది భాగాలు నిర్మితమవుతున్నాయి.

అంతేగాదు. ప్రజలకు కనిన అవసరాలను సమకూర్చడంలో క్రుశ్చేవ్ చూపిన శ్రద్ధా నక్కులనుకూడా ప్రజలు మర్చిపోలేరు. వాడకపు పరిశ్రమలు, కెమికల్ టెక్నాలజీలను బాగా వృద్ధిచేయడంలో అయనతోడ్పడ్డారు: కాస్ట్రో రష్యావచ్చినవుడు క్రుశ్చేవ్ ఆయనతో "ఈ రాకెట్లు ఆయుధాలు చూశారుగా. ఇవన్నీ మనం తిరగడానికా! కాదు...మనం ప్రజల అవసరాలు తీర్చాలంటే కెమికల్స్ పరిశ్రమను బాగా అభివృద్ధి చేయాలి" అన్నారు.

వచ్చే 48 గంటలలో భారీవర్షసూచన

బంగాళాఖాతంలో వాయుగుండం

మద్రాసు, అక్టోబరు 17: వచ్చే 48 గంటలలోనూ, శ్రీకాకుళం, విశాఖపట్టణం తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలలో భారీవర్షం ప్రారంభం కావచ్చు. ఆ తరువాత రెండు రోజులుకూడా కోస్తా ఆంధ్రలో వర్షం ఎక్కువ కావచ్చు.

మచిలీపట్నానికి 900 కిలోమీటర్ల దూరంలో బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడింది. ఇది మరింత తీవ్రమై పశ్చిమ వాయవ్యాభిముఖంగా కదులుతుంది. దీని ప్రభావంవల్ల కోస్తా ఆంధ్రలో వర్షంకురుస్తోంది.

ఇటీలో కైరోలో జరిగిన విలంధరాజ్యాధినేతల ద్వితీయ మహాసభ సందర్భంలో వాటగు విలంధరాజ్యాల అధినాయకులు ప్రత్యేక సమావేశాలు జరిపినప్పటి చిత్రం. ఎడమ నుంచి: ఇండోనేసియా అధ్యక్షుడు శ్రీ సుకార్నో, సింహాళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే, ఆల్జీరియా అధ్యక్షుడు శ్రీ అహ్మద్ బెన్‌బెల్లా, కువైట్ అధినేత షేక్ అబ్దుల్లా ఎస్. సబా.

పరదప్రాంతాల్లో మినహా రాష్ట్రంలో పైర్ల స్థితి

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని సంతృప్తి: రిమిషనులు, విత్తనాల అప్పులు ఇవ్వాలని సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాద్, అక్టో 16: అక్కడొక్కడ వరద దెబ్బతిన్న ప్రాంతాలలో మినహా ఈ సంవత్సరము పంటలు చాలాబాగా వున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వము అవసరమైనచోట్ల రిమిషనులు ఇవ్వాలని, రెండవపంటకు ఎరువుల అప్పులు ఇవ్వాలని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి ఇంకా ఇలా చెప్పారు: "గుంటూరుజిల్లాలో బాగా వరదదెబ్బతిన్న దాచేపల్లి, మాచర్ల పట్టణాల్లో అన్ని శాఖలకు చెందిన ఉద్యోగులు మంచి సేవచేశారు. ఉప్పేరు వరదవలన కైకలూరు తాలూకా బాగా దెబ్బతిన్నది. ఉప్పేరుకు షట్టర్లు అమర్చివుంటే పది పదిహేను యకరాలు రక్షింపబడివుండేది. ఇందుకు అయ్యే ఖర్చు రు. 1.50 లక్షలను రెండు వాయిదాలమీద ఋచుకోనుటకు రైతులు సిద్ధంగా వున్నారు.

కృష్ణా జిల్లాకు కనీసము 15 వేల బస్తాలు విత్తనాలు అవసరము. వానిని వెంటనే ప్రభుత్వము సరఫరా చేయగలదని ఆశిస్తున్నాను. అదనపు ఖర్చును భరిస్తామంటున్నారు రైతులు.

రెండవపైరుకు ప్రాంతాలను నిర్ణయించడము అవసరం. అధికారులు ఈ సందర్భమున వెంటనే ప్రకటించవలసివుంటుంది."

మూనెంజలకు గిరాకీ ఎక్కువగా వున్నదని రెండవపైరుకింద వీనిని సాగుచేయడానికి రైతులకు ప్రోత్సాహమివ్వాలని శ్రీ తిమ్మారెడ్డి కోరారు.

బ్రిటన్‌లో లేబర్ ప్రభుత్వం

చాగ్లా హర్షం

న్యూఢిల్లీ, అక్టోబరు 17: బ్రిటన్‌లో లేబర్‌పార్టీ అధికారంలోకి రావటంపై కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా ఇలా అన్నారు. శ్రీ విల్సన్‌ను నేను బాగా ఎరుదుదును. అయన చాలా సమర్థతకల రాజకీయవేత్త. గొప్ప వక్త రు దు. అయన ప్రభుత్వం భారతదేశానికి, ప్రత్యేకించి భారత-పాకిస్తాన్ సమస్యపై అనుకూలంగా ఉండగలదని నేను అనుకుంటున్నాను. అయన అభిప్రాయాలు, ఇంతకు క్రితం ప్రభుత్వం అభిప్రాయాలకంటే ఎక్కువ అవగాహనతో, సానుభూతితో వ్యక్తం చేస్తున్నాయి"

సమితి విద్యాసాంస్కృతిక సంస్థ సమావేశాలలో పోర్చుగల్, దక్షిణాఫ్రికా పాల్గొనటంపై చెలరేగిన వివాదంపై శ్రీచాగ్లా ఇలా అన్నారు: "వ్యక్తి హోదాను, వర్ణ, జాతివిభేదాలతో నిమిత్తంలేకుండా మానవులందరి సమానతను, నిర్లేపంకు కృషిచేసే సమితి విద్యా సాంస్కృతికసంస్థ వంటి సంస్థలలో పోర్చుగల్, దక్షిణాఫ్రికాకు స్థానంలేదు. ఈ రెండుదేశాలు పరిశీలకుల హోదాలోకూడా పాలుకుకారాదన్న రాజ్యాల వైఖరిని నేను పూర్తిగా అమోదిస్తున్నాను."

ప్రస్తుతం కొనసాగుతున్న సమితిఅభివృద్ధి దశాబ్దంలో, నిజ్ఞానశాస్త్ర, విద్యఉపాధ్యాయ శిక్షణ, వయోజనులలో నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాల నిర్వహణకుగాను అభివృద్ధి చెందుతున్న దేశాలకు సమితి విద్యాసాంస్కృతిక సంస్థ చేయగల సహాయం ఎంతైనా ఉన్నదనికూడా శ్రీ చాగ్లా అన్నారు. ఇలాంటి సహకార విషయంలో సమితి విద్యాసాంస్కృతిక సంస్థ, భారతదేశంలోమధ్య సహకారం విస్తృతం కాగలదని అయన ఆశించారు.

సమితి విద్యాసాంస్కృతిక సంస్థ సమావేశం ఈ 20 వ తేదీన పారిస్‌లో ప్రారంభమవుతుంది. శ్రీ చాగ్లా ఆ సమావేశంలో ప్రసంగిస్తారు. అయన నవంబరు 2 వ తేదీన స్వదేశానికి తిరిగివస్తారు.

బ్రిటిష్ ఆర్థిక వ్యవహారాలమంత్రి జార్జి బ్రౌన్.

చైనా అణ్వస్త్ర పరీక్ష

విబంధ దేశాల అభిప్రాయం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 17: చైనాజరిపిన అణ్వస్త్రపరీక్షమూలంగా అదే శాన్తిసమితిలోకిలేచ్చేందుకు,నిరాయుధీకరణపై సంతవాలను జోరుచేసి ఒప్పందం కుదుర్చుకువేందుకు అయిన యత్నాలకు ప్రోద్బలం ఇవ్వడం మంచిదిగా కన్పిస్తున్నదని పలువిధ నిబంధదేశాలవారు భావిస్తున్నారు.

అణ్వస్త్రాల నిషేధంపై అధినాయకసభ జరగాలని చైనావేసిన సూచన ఇక్కడ అట్టే పనిచేసినట్లు తోచదు. మాస్కో ఒప్పందాన్ని, అనగా అణ్వస్త్రపరీక్షల నిషేధపు ఒప్పందాన్ని గూర్చి విమర్శించిన సందర్భంలోగూడా చైనా ఇటువంటి సూచన చేసివుంది. పోతే ఇప్పుడు చైనా సూచనను ఆమోదించడం అంటే, ప్రపంచంలో అణ్వస్త్రనిర్మూలనకు దిగడానికి ఆలోచన ప్రారంభించడం అవుతుంది. అప్పుడు ప్రపంచంలో చైనా అంత సైనిక సంపత్తిగలదేశం ఇంకొకటి వుండదు.

అయితే చైనా సూచనను ఇప్పుడు పాకిస్తాన్, రుమేనియాలు బలపరుస్తున్నాయి.

వైజీరియా ప్రతినిధి "చైనా అట్లా చేసిందని నేను ఏమీ అనలేను. చైనాను చూచినవర్తతి, సమితిలో ఆ దేశానికి ప్రవేశం కల్పించని పద్ధతి అట్లావున్నాయి"అన్నారు.

పాకిస్తాన్ ప్రతినిధి ఇప్పుడు చైనా ప్రతిష్ఠ పెరుగుతుందన్నారు. చైనా ఈపరీక్ష కొనసాగించడం మాకు సంతోషంకాదు. అయినా చైనా అధినాయకసభ జరగాలని మాచించింది. అందుకు మేము పాల్గొన్నవాము అన్నారు.

మాస్కో ఒప్పందాన్ని, కెయిరో ప్రకటనను కాదన్ని చైనా ఈ పరీక్ష చేయడం పెద్దగా రిచారించవలసిన విషయం అని భారత ప్రతినిధి విన్నారు. చైనా ఈ పరీక్షలో సమితిని ధిక్కరించడంకూడా వున్నదన్నారు.

"ఇప్పుడు ఈ పరీక్షతో చైనా సర్వ అణ్వస్త్రరాజ్యాల అణ్వాయుధాలపైన విషేధం కోసం ఎత్తుచేస్తున్నది. ఆ విధి జరిగినపుడు చైనానుమీందిన సైనిక సంపన్నమైన ధేశం ప్రపంచంలో ఇంకొకటి వుండదు. విరాయుధీకరణం అదుపులో జరగాలి. ఆ అదుపు అన్ని దశలలోను వుండాలి" అన్నారు.

అవినీతి ఉద్యోగులకు శిక్షలు

హైదరాబాద్, అక్టోబరు 16: 1964 జూన్ 30 లో అంతమైన మూడు మాసాల్లో ఈ క్రింది ఉద్యోగులకు లంచపు ఆరోపణలపై శిక్షలు పడినవి.

గణిత్: ఒక అసిస్టెంటు ఇరిగేషన్ ఇంజనీరును ఉద్యోగమునుండి డిస్మిస్ చేశారు. ఇండస్ట్రియల్ ట్రయినింగ్ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ వొకరిని ఉద్యోగమునుండి తీసివేశారు: ఒక తహశీల్దారును, ఒక డిప్యూటీ తహశీల్దారుగా మార్చారు.

నల్గొండ: ఒక డిప్యూటీ తహశీల్దారును శిక్షణ కొరకు తీసివేశారు. ఒక సబ్ రిజిస్ట్రారు ఉద్యోగమునుండి తీసివేశారు: ఒక పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగమునుండి తీసివేశారు: ఒక పోలీసు హెడ్ కానిస్టేబుల్ ఉద్యోగమునుండి తీసివేశారు: ఒక పోలీసు ఎస్సైపై కేసు నడుస్తోంది.

శ్రీ కేదర్ కుమార్ సింగ్ అనే ఒక పోలీసు ఎస్సైపై కేసు నడుస్తోంది.

శ్రీ కేదర్ కుమార్ సింగ్ మరియు శ్రీ సురేంద్ర సింగ్. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 88 సెక్షన్ ప్రకారం ఈ ఉత్తర్వులు జారీచేయబడినాయి.

4 వ ప్రణాళికలో రు 700 కోట్లు పెట్టుబడి

మరొక ముసాయిదా సిద్ధం అవుతున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 17:

నాల్గవ ప్రణాళికలో రు 700 కోట్లు పెట్టుబడికి ప్రభుత్వము ముసాయిదా ప్రణాళిక నొకదానిని తయారుచేస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ వెల్లడించారు.

ఈ ప్రణాళిక అమలుకుగాను ఆంధ్రప్రదేశ్ స్వయంగా రు 140 కోట్లు సంపాదించుకోగలదని కేంద్రమునుండి 80 నుంచి 85% సహాయం లభించగలదని ఆశిస్తున్నట్లు అయన చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు సచివాలయంలో రాష్ట్ర ప్లానింగ్ సలహా మండలి మొదటి సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు: "నాల్గవ ప్రణాళిక అంతానికి వ్యవసాయోత్పత్తిని 118 లక్షల టన్నులకు హెచ్చించదలచారు. ఈ లక్ష్యమును సాధించే నిమిత్తము వ్యవసాయ కార్యక్రమాలకు మొత్తము ప్రణాళికలో 19.3% లేదా రు 135 కోట్లు కేటాయించదలచాము.

నాగార్జునసాగర్, పోచంపాడులతో సమీకృత గేషన్ క్రింద రు 100 కోట్లు పెట్టుబడి సూచించబడింది. పెద్ద పెద్ద ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి పథకాలను తీసుకొని నిర్వహించాలని భారత ప్రభుత్వము వారు ఆలోచిస్తున్నారు. అందువలన నాగార్జునసాగర్‌ను, ఇతర పెద్ద ప్రాజెక్టులను పూర్తిగా కేంద్రము స్వాధీనము చేసుకోగలదని ఆశిస్తున్నాము.

విద్యుచ్ఛక్తి అభివృద్ధికి మొత్తము పెట్టుబడిలో 28.5% అంటే 200 కోట్లు కేటాయించదలచారు. పరిశ్రమలకు రాష్ట్ర ప్రణాళికలో సముచితస్థానము వుండాలి. ఇందు నిమిత్తము రు 50 కోట్లు కేటాయిస్తారు. రోడ్లు, రవాణాఅభివృద్ధికి రు 48 కోట్లు ఖర్చు చేయదలచాము. రవాణా సమస్యను పరిశీలించవలసిన అవసరాన్ని గుర్తించి ప్రణాళికాశాఖలో ప్రత్యేక విభాగము ఏర్పాటు చేయబడింది.

సాంఘికసేవలకు రు 140 కోట్లు ఖర్చు నిర్ణయించబడింది.

వాల్గవ ప్రణాళికాకాలంలో కొత్తప్రాంతాల అభివృద్ధికిగాను రు 25 కోట్లు మొత్తముగా కేటాయించనున్నట్లు ముఖ్యమంత్రి ఒక ముఖ్యమైన ప్రకటనచేశారు.

రోడ్ల అభివృద్ధి

వాల్గవప్రణాళికాకాలంలో 2 వేల మైళ్ల పాడవురోడ్లు అభివృద్ధిచేయబడుతుంది. వీనిలో కొత్తరోడ్ల నిర్మాణము, పాతరోడ్లకు సురమ్మతులు కలిసివుంటాయి.

విద్యారంగములో 6-11 సంవత్సరాల పిల్లలు 15 లక్షలమందిని చేర్చదలచారు. దీనితో వాల్గవప్రణాళిక అంతానికి పిల్లల సంఖ్య 52 లక్షలుఅవుతుంది. తృతీయప్రణాళిక అంతములోని 73.60% 95.70% అవుతుంది. 11-14 సంవత్సరాలవయస్సు పిల్లలను 3 లక్షలమందిని చేర్చుకోదలచారు. దీనితో విద్యార్థుల ప్రవేశశాతము 25.30 నుండి 40.50 కు పెరుగుతుంది. సెకండరీ విద్యవిషయంలో విద్యార్థుల ప్రవేశమును 2.5 లక్షలనుండి 5.34 లక్షలకు హెచ్చించదలచారు. ఇందువలన విద్యార్థుల చేరికవాల్గవ ప్రణాళికా అంతమునకు 22% అవుతుంది.

వాల్గవప్రణాళికలో ఖ్యాతున్న వైద్యకళాశాలను అభివృద్ధిచేసి బోధనకు ఉపయోగించే ఆస్పత్రులలో పడకలసంఖ్యను హెచ్చిస్తారు. జిల్లా కేంద్ర ఆస్పత్రులలో మంచాల సంఖ్యను 250 కు పెంచి తాలూకాకేంద్ర ఆస్పత్రులను అభివృద్ధిచేస్తారు. పడకల సంఖ్యను 30 నుంచి 50 కి హెచ్చిస్తారు. ప్రతిప్రాథమిక ఆరోగ్యకేంద్రములకు మరో రెండు ఉపకేంద్రాలను ఏర్పాటుచేస్తారు. కుటుంబ నియంత్రణకు ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తారు."

(పారంభములో ముఖ్యమంత్రి వర్తమాన ప్రణాళికతో పాటు మొదటి మూడు ప్రణాళికల అమలును సమీక్షించారు. అమలుకున్న ప్రకారము రు 312.66 కోట్ల ప్రణాళిక అమలు జరుగగలదని ఆశిస్తున్నట్లు అయన చెప్పారు. ఇందులో మొదటి మూడు సంవత్సరాలలో రు 165 కోట్లు ఖర్చు అయిందని ఈ సంవత్సరం రు 73.40 కోట్లు, వచ్చే ఏడాది రు 74.26 కోట్లు ఖర్చు కాగలదని చెప్పారు.

"1963-64 లో 70.73 లక్షల ఆహారధాన్యాల వుత్పత్తి అంచనా వేయబడింది. కొన్ని ప్రాంతాలలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల వలన గత సంవత్సరము తృణధాన్యాలు, కాయ ధాన్యాల ఉత్పత్తి తగ్గింది. తృతీయ ప్రణాళికాంతమునకు ఆహారోత్పత్తి 90.97 లక్షల టన్నులు వుండవచ్చును.

భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల క్రింద తృతీయ ప్రణాళిక అంతానికి కొత్తగా 4.24 లక్షల యకరాలు సాగులోకి వచ్చింది. తృతీయ ప్రణాళికాంతమునకు 8.23 లక్షల యకరాలు సేయదలచారు. ఈ లక్ష్యము చెరువులతో అశిస్తున్నాము.

తృతీయ ప్రణాళికాంతములో విద్యుచ్ఛక్తి ఉత్పాదకశక్తి 213 మెగావాట్లు వుండేది. తృతీయ ప్రణాళికాంతమునకు మరో 198 మెగావాట్లు తోడికి కలుస్తుంది. వాల్గవ ప్రణాళిక మొదటి సంవత్సరం కాగలదని. కొత్త పథకం [illegible] తరువాత అయిదు వత్సరాలలో 60 మెగావాట్ల విద్యుచ్ఛక్తి [illegible] ది.

రాష్ట్రము అయిదు తృతీయ ప్రణాళికాలంలో 18% పెరుగగలదని ఆశిస్తున్నాము. మొదటి రెండు

విశాఖ ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం

ప్రాథమిక పనులు ప్రారంభం

విశాఖపట్నం, అక్టోబరు 17: విశాఖపట్నం దేవు నగరంగా 500 ఎకరాల స్థలంలో, ప్రైవేటు రంగంలో స్థాపించబడే ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణపు ప్రారంభిక పనులు నేడు మధ్యాహ్నం ప్రారంభమయ్యాయి. కోరమండల్ ఫెర్టిలైజర్స్ చేర్మన్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ ఫ్యాక్టరీ నిర్మాణ స్థలంలో ప్రత్యేకమంగా ఒక పారమట్టి త్రవ్వి ప్రక్రియ చేశారు. అంతకుముందు శ్రీ అయ్యంగార్ దంపతులు సరాయంబరంగా పూజ చేశారు. ఈ ఫ్యాక్టరీ పూర్తిగానిర్మించబడినతరువాత రోజుకు 1500 టన్నుల ఎరువులను ఉత్పత్తి చేస్తుందని తెలుస్తున్నది. (స్వ వి)

తెల్లమచ్చలకు ఉచిత వైద్యము

"స్వేతికా" తెల్లమచ్చలను సమూలముగా నాశనము చేయుటలో విశిష్టమైన ఆయుర్వేద ఔషధము. రాత్రిం బవళ్లు కష్టపడి పరిశోధించి దివ్య ఔషధము. ఒక నెల రోజులు ప్రచారముకొఱకు ఉచితముగా ఒక సీసా మందు పంపబడును. వ్యాధికాలము ఉత్తరంలో వ్రాయండి.

Shyam Ayurved Bhavan
P. O. Katrisarai (Gaya)

గ్లోబ్ ట్రాన్సిస్టర్

జపాన్‌చే కనుగొనబడిన తేలు రేడియో. పెద్ద రేడియోలాగ పనుకుతుంది. అచ్చి ట్రాన్సిస్టరులు, లౌడ్‌స్పీకరులు గ్యారంటీ. జపాను తయారీ. మీరు ఇష్టమైనవచోట నంగితం, హార్నులు పగ్గేలా వినండి. గ్యారంటీగా ప్రపంచమందలి ప్రతి స్టేషనుస్థానికంగా వినబడును. విసటానికి సిద్ధంగా పంపబడును. బార్బి పెట్టుతోపనిలేదు.అమ్మనైనదిఅందమైనది. 3సంవత్సరాల గ్యారంటీ ఇవ్వబడును. టిల్స్ నం. TR 45 వెల రు. 68/- వి. పి. పి. పార్సిలు రు.6 రేడియోకు లెదర్‌కేసు రు.7/-
INDUSCO(AM-68) Phapala,Aligarh.

TATA-FISON PESTICIDES

టాటా- ఫైసన్

క్రిమి సంహారిణులు

కీడ క్రిముల నివారణ కొరకు

సల్కాల్

ఎర్రనల్లి, మామిడి తేనెమంచు, ద్రాక్ష బూడిద తెగులు, ప్రత్తి చల్ల తెగులు

డిస్ట్రిబ్యూటర్లు:

RALLIS INDIA LIMITED

రాలీస్ ఇండియా లిమిటెడ్

ఫెర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్ డివిజన్



కోయంబత్తూర్‌లో పోలీస్ కాల్పులు

మాజీ సబిన్‌స్పెక్టర్ మృతి: బియ్యం కోసం దుకాణంమీదికి గుంపుదాడి

కోయంబత్తూరు, అక్టోబర్ 18: అర్జునన్ అనే ఒక మాజీ పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ నిన్నసాయంత్రం తుపాకితోకాల్చివేయబడ్డాడు. అర్జునన్ దాదాపు 300 మంది గుంపును ముప్పుకట్టి స్థానిక పోలీసుస్టేషన్‌మీద దాడి చేశారు.

పోలీసు ఉద్యోగుల కథనంలో ఇలా వుంది: గుంపు రాళ్ళు, ఇటుకలు, కమ్మపుడ్డలు తీసుకుని వైసియల్‌విధి పోలీసు "లాణామీదికి "లాణాను లూటీచేయండి" అని నినాదాలు చేస్తూ సాగివచ్చారు. గుంపు రాళ్ళురువ్వటంలో 'డ్యూటీ'మీదవున్న సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ ముత్తుస్వామి తీవ్రంగా గాయపడ్డాడు. ఆత్మరక్షణకోసం ఆయన రక్షణపోలీసు నేలలోని తుపాకితీసుకొని, అర్జునన్‌పై కాల్పులు జరిపారు. అర్జునన్ అక్కడే కుప్పకూలి మరణించాడు.

ఈ సంఘటనకుముందు సుమారు మూడు వేలదాకా వున్న పెద్దగుంపు శుక్రవారపు పేటలోని ఒక దుకాణముందు గుమిగూడి బియ్యం ఇవ్వవలసినదిగా పట్టుబట్టారు. దుకాణంలో బియ్యం లేనిచెప్పగా, జనం మూర్కపు పట్టుపట్టి దుకాణం సోదాచేస్తామన్నారు.

ఇంతలో పోలీసు డివ్యూటీ సూపరింటెండెంటు కొందరు పోలీసులతో అక్కడికివచ్చి, మరీధూకుడుగా ప్రవర్తించిన ఆరుగురిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

ఈ ప్రదేశానికి వస్తున్న జిల్లాకలెక్టర్ శ్రీ టి. ఎన్. శంకరన్ కారును గుంపులోని కొందరు స్త్రీలు అటకాయించి అడ్డగించిన వారిని విడిచిపెట్టవలసినదిగా నిగ్గుదీశారు. అదే విధంగా కలెక్టరు, తక్షణం వారివిడుదలకు ఉత్తరువుచేశారు. జనం తిండికిలేక మాడిపోతున్నందువల్ల బియ్యం సప్లయిచేయవలసినదిగా అర్జునన్ కలెక్టర్‌కు చెప్పాడని, దీనికి కలెక్టర్ తగువర్యలు తీసుకుంటానని చెప్పి, జనాన్ని వెళ్ళిపోవలసినదిగా కోరారని కూడా పోలీసులు తెలియజేశారు.

ఇంతకుముందు, దుకాణంవద్ద లాటీ ప్రయోగం జరిగినప్పుడు ముగ్గురుగాయపడ్డారు. వారిలో ఒకనిని ఆస్పత్రిలోచేర్చారు. సాయుధ పోలీసులు ఆప్రదేశంవద్ద గస్తీతిరుగుతున్నారు. పరిస్థితి ఇప్పుడు అదుపులోకివచ్చింది అని పోలీసులు చెప్పారు.

[ఇప్పుడు మరణించిన అర్జునన్, కొంతకాలం క్రింటల ఈరోడ్‌వద్ద పూర్తి పోలీసు యూనిఫారం దుస్తుల్లో బహిరంగంగా సారాబట్టీపెట్టి ప్రతికలకు ఎక్కివున్నాడు. శిక్షవిధించగా అతడు జామీనుమీద విడుదలఅయి వున్నాడు.]

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రకటన

పోలీసు డివ్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఇ. ఎల్. స్టీఫెన్సీ రాత్రి లుక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ లోగడ, కోయంబత్తూర్‌లో ఆర్. వి. పురం పోలీసుస్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన అర్జునన్ నాయకత్వంలో ఒకగుంపు, బలవంతంగా తుపాకులు స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో బి-1 పోలీస్ స్టేషన్‌లో చొరబడటానికి యత్నించిందన్నారు. ఆ సమయంలో స్టేషన్ వద్ద డ్యూటీలో ఉన్న సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ముత్తుస్వామి వెలుపలికివచ్చి, అతనిని వెళ్లిపోవలసినదిగాకోరారు. ఈ సలహా నుపాటించకగుంపు మీదిమీదికివచ్చి రాళ్ళు, పాదరక్షలు, యింకా యితర వస్తువులు స్టేషన్ మీదికి సబ్‌ఇన్‌స్పెక్టర్‌మీదికి గిరవాటు వేయటం మొదలుపెట్టారు. దీనిపై శ్రీ ముత్తుస్వామి, ప్రక్కనే నిలువబడిఉన్న రక్షకపోలీసు వద్దనుంచి తుపాకి గుంజుకొని ఆత్మరక్షణకోసం అర్జునన్‌మీదికి ఒక టూటా కాల్చారు. కంఠం దిగువగా తగిలిన గుండుదెబ్బకు అర్జునన్ అక్కడి కక్కడే కుప్పకూలి మరణించాడు" అని శ్రీ స్టీఫెన్సీ తెలిపారు.

వ్యవసాయానికి విద్యుత్ సరఫరా

34 తాలూకాలలో నిర్బంధాలు తొలగింపు

మద్రాస్ అక్టోబరు 16: మరో 34 తాలూకాల్లో విద్యుచ్ఛక్తి సరఫరాపైగల గ్రూపింగ్ నిర్బంధాలను వదలించివేయటం పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రాటన్ నేడు శాసనసభలో వెల్లడించారు. దీనితో మొత్తము 103 తాలూకాలలో 69 తాలూకాలలో నిర్బంధాలు పోతాయి.

వ్యవసాయ పంపులసంఖ్య మొదటి ప్రణాళిక నుండి 1964 మార్చి అఖరుకు 14,373 నుండి 1,88,514 కు పెరిగాయనీ 1966 మార్చి నాటికి 2,20,000 కాగలవని పరిశ్రమల మంత్రి తెల్పారు.

పరిశ్రమల స్థాపనపట్ల ప్రభుత్వాసక్తిలోపం

రాజమండ్రి సభలో విమర్శ: తూ॥ గో॥ జిల్లా లఘుపారిశ్రామిక సంస్థల సంఘం స్థాపన

రాజమండ్రి, అక్టోబరు 16: పరిశ్రమల విషయంలో మనరాష్ట్రం కుంటుపడటానికి ప్రభుత్వాసక్తి లోపమే ముఖ్యకారణమని శ్రీ లక్ష్మీరు బుల్లయ్య విమర్శించారు.

తూర్పు గోదావరిజిల్లా లఘు పారిశ్రామిక సంస్థల సంఘస్థాపన వందర్భంగా గత సోమవారం జరిగిన సభలో మాట్లాడుతూ, పారిశ్రామికంగా మన రాష్ట్రం కుంటుపడటానికి కేంద్ర ప్రభుత్వ అనాధరణ, మనలో దీక్ష-పోర్పు-నేర్పు లోపించడం కూడా కొంతవరకు కారణమని శ్రీ బుల్లయ్య అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరావు సై సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఇలా అన్నారు: "నావద్ద యింత సొమ్మున్నది. ఇంకా యింత సొమ్ము తేగలను. చిన్న పరిశ్రమ పెడదామని వున్నది. ఏ పరిశ్రమ యిక్కడ పెడితే ప్రయోజనకరంగా వుంటుంది. వివరాలు సలహా యివ్వండని స్థానిక పరిశ్రమలశాఖ ఆసిస్టెంటు డైరెక్టరును అడిగితే ఎంత కష్టపడి చదివినా మూడునెలలకు కూడా అర్థంకాసట్టి అచ్చు కాగితాలు యిస్తారు. అంతేగాని ఫలానా పరిశ్రమ పెట్టండి. ఇంత పెట్టుబడి అవుతుంది. యంత్రాలు ఫలానా విధంగా దొరుకుతాయి. అనే సప్లమెంటరీ సలహా యివ్వగల స్థితిలో మన రాష్ట్రపరిశ్రమల శాఖ లేదు. మద్రాసు రాష్ట్రంలో సంపూర్ణ సాంకేతిక సలహా ఎంతో ఉదారంగా యిచ్చి పనోయవడుతూండటమువల్ల అక్కడ పరిశ్రమలు ఉరకలు, పరుగులుగా అవతరిస్తున్నాయి.

జిల్లాలో లభించే మడిసరుకులో వ్యవసక్తిపై ఆధారపడి ప్రక్కనగరాలలో పల్లెలలో మార్కెట్ పనకూర్చుకోగల వరుకును ఉత్పత్తిచేయగల పరిశ్రమలనే పారిశ్రామికులు పెట్టుకోవాలి. ఏకాకి పట్టణంలో ఏర్పడేభారీ పరిశ్రమలకు పనికివచ్చే సామగ్రి ఉత్పత్తి చేయగల పరిశ్రమలను వెంకోల్పడంకూడా యోచనీయము."

శ్రీ పోలాసీతా రామశాస్త్రి స్వాగతవచనాలు పలుకుతూ, జిల్లాలలోని 11 తాలూకాలలో వేర్వేరు మధ్యరకం పరిశ్రమలను నిర్వహిస్తున్న 400 మంది పారిశ్రామికులు యీ సంఘంలో వున్నారని, తమ తమ పరిశ్రమల అభివృద్ధికి పరస్పర సహాయ సహకారము అందజేయడానికి, ప్రభుత్వంనుండి పొందదగు సహాయ సహకారములను సంఘసభ్యులందరికీ అందించడం, జిల్లాలలో యింకా మధ్యరకం పరిశ్రమస్థాపనకు తోడ్పడటం సంఘంయొక్క లక్ష్యాలని చెప్పారు. సభకు అధ్యక్షతవహించిన శ్రీ దంటు భాస్కరరావు మాట్లాడుతూ, లఘుపరిశ్రమలలో పనిచేస్తూ ఉత్పత్తికి విడుదలచేయబడ్డ ముడిసరుకును లాభాలి కమ్ముకునే దురలవాటు యీ జిల్లాలలోకి ప్రాకకుండా కాపాడటం యీ సంఘం బాధ్యతన్నారు.

స్టేట్‌బ్యాంకు రీజియనల్ శ్రీ వి. ఆర్. కృష్ణన్, శ్రీ నూరి సరస్వన్నగార్లు కూడా మాట్లాడారు. శ్రీ పప్పునాగలింగస్వామివందన సమర్పణచేశారు.

సై సంఘానికి క్రిందివారిలో కార్యవర్గమేర్పడినది. శ్రీయుతులు బోడె అప్పారావు (కాకినాడ)-అధ్యక్షులు: పప్పునాగలింగస్వామి (ధవళేశ్వరం)-కార్యదర్శి: నూరిన ముదీశ్వరరావు (రాజమండ్రి) - కోశాధికారి: మరో 22 మంది సభ్యులు, (స్వ. వి)

భారతీయుల సమస్య

సింహళం హేగ్‌కోర్టుకు పోవచ్చు

కొలంబో, అక్టోబరు 17: ఆక్రమంగా సింహళంలో ప్రవేశించి నివాసం ఏర్పాటుచేసుకున్నవారిని మాత్రమే భారత్‌కు తిరిగిరావివ్వడానికి ఆమోదిస్తామని భారతప్రభుత్వం వాదించేపక్షంలో ఈ సమస్యను సింహళప్రభుత్వం హేగ్‌కోర్టుకు నివేదించవచ్చునని ఇన్నాటి విషయజ్ఞులైనవారు అంటున్నట్లు "ఎన్" అనే ఇంగ్లీషు దినపత్రిక కొన్నివార్తలు ప్రచురించింది.

ఈ విషయంలో తవవాదం సహేతుకమని సింహళం భావిస్తున్నదని, అందువల్ల అవసరమైతే ఈ సమస్యను ఇరువర్గాల ఆమోదానికి వచ్చే అంతర్జాతీయప్రవక్తికల్పిన పరిష్కారం ముందు వుంచడానికి సంకోచించరదనికూడా వీరు అంటున్నట్లు ఈ పత్రిక తెల్పుతున్నది.

ఏమైనా అక్టోబరు 22-న ఢిల్లీలో శ్రీమతి సిరిమావో జరిపే మంతనాలు అనంతరంగానే ఈ వ్యవహారం ఏమయ్యేది తేలదు.

పటేల్. నెహ్రూ జన్మదినోత్సవాలు

హైదరాబాదు, అక్టోబరు 16: హైదరాబాద్ నగర కాంగ్రెసు సంఘం అక్టోబరు 31 న పటేల్ నవంబరు 14 న నెహ్రూ జన్మదినోత్సవాలను జరపాలని నిశ్చయించారు. ఈ సమయంలో నగరంలో కాంగ్రెసు సభత్య వుద్యమం జరుగుతుంది.

భారత్‌లో రు.100 కోట్ల సరుకు కొనుగోలు

ఈ సంవత్సరంలో రష్యా సంసిద్ధత

న్యూఢిల్లీ, అక్టోబరు 16: ఈ సంవత్సరం భారత్‌లో ధాదాపు రు. 100 కోట్ల విలువగల సరుకులను కొనుగోలు చేయడానికి రష్యా సిద్ధంగావున్నట్లు ఆదేశంనుంచి వచ్చిన వాణిజ్య ప్రతినిధివర్గంవారు తెలియజేస్తున్నారు.

ఈ ప్రతినిధివర్గం మొన్న మంగళవారం నాడు ఇచ్చటకు వచ్చింది. రష్యా భారత వాణిజ్య సమాధానం కింద 1965 లో రష్యాకి ఇక్కడ కొనగల సరుకులనుగూర్చిన జాబితాలను ఈ ప్రతినిధివర్గం నిశితం చేసుకుంటుంది.

నేడు వీరు వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయ్‌షెను కలుసుకున్నారు.

ఈ మంతనాలలో రష్యా ప్రతినిధివర్గం తాము భారతదేశంలో 1963 కన్నా 50 తాము మొదలు 70 శాతంవరకు ఎక్కువ సరుకులను కొనగోలు చేయాలన్న ఉద్దేశం కల్గివున్నట్లు వ్యక్తం చేశారు.

భారతదేశంలో వరదవిరోధానికి పనికివచ్చే సామగ్రులను దాదాపు రు. 10 కోట్ల విలువ చేసేటాటిని భారత్‌కు సరఫరా చేయడానికి గూడా రష్యా సిద్ధంగావున్నట్లు వారు పేర్కొన్నారు.

ఈ సంవత్సరంలో, అనగా వర్తమాన ఆర్థిక సంవత్సరంలో భారత దేశంనుంచి 100 కోట్ల రూపాయల విలువచేసే సరుకును రష్యా కొనగలదని చెప్పారు.

రష్యా, భారతదేశాలమధ్య వర్తక వాణిజ్యాలు పెంపు చెందుతున్నందుకు శ్రీ షణ్ముఖంతృప్తిని ప్రకటించారు.

విజయవాడ వ్యభిచారిణులకు కారాగారవాస శిక్షలు

విజయవాడ, అక్టోబరు 15: గత మూడు నెలలోను ఈపట్టణంలో సుమారు 300 మంది స్త్రీలకు వ్యభిచార నేరాలక్రింద 4 నుంచి 8 వారాలపాటు జైలుశిక్షను ఆనరరీ సెకండ్‌క్లాస్ ప్రిసైడింగ్ మేజస్ట్రేట్ శ్రీ ముమ్మనేని వెంకట్రామయ్య విధించారు. కారాగారవాస శిక్షను విధించడం ఈపట్టణంలో యిదే ప్రథమం. బహుశా రాష్ట్రంలోనే యిది ప్రారంభమేమోకూడా. ఇందువల్ల వ్యభిచారులను ప్రోత్సహించే లాడ్జింగులన్నీ మూతపడ్డాయి.

జూదచట్టంక్రింద 474 మందిని, రోడ్ ట్రాఫిక్ రూల్స్‌క్రింద 853 మందిని, సినీమా థియేటర్లలో చుట్టలు కాల్చినందుకు 263 మందిని, రవుడీతనానికి 646 మందిని కూడా ఆయన శిక్షించారు.

ఇంత భారీఎత్తున శిక్షలుపడడంవల్ల పట్టణంలో శాంతి భద్రతలు కాపాడడం సులభమైనదని ప్రముఖ న్యాయవాదులు, పుర ప్రముఖులు అన్నారు. (స్వ వి.)

నా రాజీనామా వార్త పూర్తిగా అసత్యం

టి.టి.కె. ఖండన: 4 వ ప్రణాళిక పరిమితిపై తనసూచన సర్వామోదం పొందినట్లు వెల్లడి

బెంగుళూరు, అక్టోబరు 17: తాము రాజీనామా యిచ్చినట్లు న్యూఢిల్లీ వార్తా పత్రిక ఒకదానిలో ప్రచురింపబడిన వార్తను కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేటిరాత్రి ఖండించారు.

పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ ఆయన ఈ వార్తను పుట్టించినవారెవరోకాని 'చురుకైన ఆలోచనాశక్తి' కలవారని అన్నారు. తామే స్వయంగా ప్రణాళిక పరిమాణాన్ని సూచించామని, ప్రతిఒక్కరు దానిని పూర్తిగా అంగీకరించినట్టు కనబడిందని ఆయన తెల్పారు.

చతుర్థ ప్రణాళికయొక్క పరిమాణాన్ని గూర్చి తాముంతా అనేక అభ్యాసాలు చేస్తూ వచ్చామని. ప్రణాళికకు తాత్కాలికంగా రు. 19,000 కోట్లు పెట్టుబడిగా నిర్ణయించామని, ప్రస్తుత పద్దుక్రింద మరో రు. 2500 కోట్లు పెట్టుబడి పెట్టవస్తామని ఆయన చెప్పారు.

ప్రణాళిక పరిమాణంపై 'సంపూర్ణాంగీకారం' కుదిరిందని అర్థికమంత్రి తెలియచేశారు. కొన్ని చర్యలను తీసుకుంటే, ముఖ్యంగా పారిశ్రామికరంగంలో, ప్రణాళిక పరిమాణాన్ని మరికొంత పెంచటానికి అవసరమైన అదనపు ఆదాయమార్గాలు లభించగలవని భావిస్తున్నట్లు ఆయన తెల్పారు. ఈ కారణంగానే ప్రణాళిక పెట్టుబడిని ఉన్న ఆదాయమార్గాలకన్నా మరో 1,000 కోట్లు ఎక్కువగా తాత్కాలికంగా నిర్ణయించటమైంది. పరిశ్రమలు, గృహనిర్మాణశాఖల్లో ప్రయివేటురంగం రు. 7000 కోట్లు పెట్టుబడి పెడుతుంది, ప్రణాళిక పరిమాణంలో ఈ ప్రయివేటు పెట్టుబడికూడా చేర్చబడింది.

చతుర్థప్రణాళికను నికరంచేయటానికి ఇంకా కొన్నాళ్ళుపడుతుందని, 1966 మొదటిమూడు నెలల్లో ప్రణాళిక తుదిస్వరూపం తెలియవచ్చునని తమకుంటున్నామని శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

పెద్ద ప్రాజెక్టుల ముఖ్యంగా శరావతివంటి విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్వహణను తాము స్వీకరించటానికి కేంద్రం ఆలోచిస్తున్నదని ఆయన తెలియచేశారు.

రాజస్థాన్ కాల్వ ప్రాజెక్టును కేంద్రం నిర్వహించాలని తాము ప్రణాళికా సంఘానికి మంత్రివర్గం తాలూకు ప్రత్యేక సంఘానికి సిఫార్సు చేయాలనుకుంటున్నామని ఆయన తెల్పారు. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి ఒకేమాదిరి సమస్యలా ఉండవని అందువల్ల కేంద్రం నిర్వహించవలసిన ప్రాజెక్టుల విషయమై యీవాటు దేశానికి ఒక ప్రత్యేక విజ్ఞప్తినావలిని నిర్ణయిటు చేయలేమని ఆయన అన్నారు.

చతుర్థ ప్రణాళికలో నిరుద్యోగ సమస్యను గూర్చి ప్రస్తావిస్తూ ఆయన ఆ స్వవరిలో దాదాపు 230 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలనుకుంటున్నామని చెప్పారు.

భారీ పరిశ్రమల కారణంగా వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయజాలమని ఆయన ఒకరి ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

చైనా అణ్వస్త్రప్రయోగ పరీక్షను జరిపిన చర్యపై ఇప్పుడు భారత్ రక్షణ రంగానికి ఎక్కువ మొత్తాన్ని కేటాయిస్తుందా అని ప్రశ్నించగా ఆయన రక్షణరంగానికి ప్రస్తుతం పెడుతున్న గరిష్ట మొత్తంకన్నా ఎక్కువ వ్యయం చేయాలేమని, అణుబాంబులను మనం ఉత్పత్తి చేయాలనుకోవటంలేదని, అది మన విధానమని వివరించారు. అణుయుద్ధం ఏర్పడినట్లయితే అది ప్రపంచ యుద్ధమేనని, చిన్న దేశాలే అణ్వస్త్రాలను తయారుచేయటానికి ప్రయత్నిస్తున్నాయనే విషయం దేశప్రతిష్ఠకు సంబంధించిన విషయం మాత్రమే అని ఆయన తెలారు.

రష్యాలో వచ్చిన మార్పులనుగూర్చి ప్రస్తావిస్తూ ఆయన ప్రభుత్వంలో మార్పులు వచ్చినంతమాత్రాన పరాత్రుగా ఆదేశ విదేశాంగ విధానం, విదేశీ సంబంధాలు మారిపోవని, శ్రీ నెహ్రూ మరణించగానే మన విదేశాంగవిధానం మారిపోలేదని ఆయన చెప్పారు.

దాపుడుధనం విషయమై మాట్లాడుతూ శ్రీ కృష్ణమాచారి ఇప్పటికు తాము ఎవరివద్ద దాపుడుధనం ఉన్నదో కనుగొని గల్గామని, దాపుడుధనాన్ని వెలికి దీయటానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటుచేశామని తెలియజేశారు.

టోకు, వినిమయ స్థాయిల్లో ప్రతిపదిక అవసరాలపై కొంత అజ్ఞాయిషీ, క్రమశిక్షణ లేకుండా అర్థిక ప్రణాళికను తయారుచేసుకోలేమని ఆయన అన్నారు. రెండు పెద్ద సమస్యలలో ఇది ఒక టి. ఇంకొకటి కుటుంబ నియంత్రణ సమస్య. ప్రణాళిక ఏ విధంగా ఉన్నప్పటికీ ప్రస్తుత లెఖాప్రకారం జనాభా పెరుగుతూ ఉంటే ప్రణాళికవల్ల ప్రయోజనమేమీ ఉండదు.

ఆహారం, వంట నూనెలు, వస్త్రం గృహపాలన్నీ కంట్రోళ్ళు ఉండాలని తాము భావిస్తున్నామని, ప్రజలు తమ ఈ ఉద్దేశాలను మన్నించకపోతే ద్రవ్యోల్బణతప్పదని మంత్రి చెప్పారు.

సాంఖ్యాయనశర్మ శతజయంత్యుత్సవం

హైదరాబాద్, అక్టోబరు 17: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అక్టోబరు 19 వ తేదీ సా. 6-30 లకు రవీంద్రభారతిలో ఆచంట వెంకటరాయ సాంఖ్యాయనశర్మ శతజయంత్యుత్సవాలను ప్రారంభిస్తారు. సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ తెన్నేటి విశ్వనాథము సభవారికి స్వాగతము పలుకుతారు.



డాల్ఫ్

తయారీదారులు: జెఫ్రీ మేనర్స్ & కంపెనీ లిమిటెడ్



ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్‌లో ఇండియన్ రిఫైనరీస్ లిమిటెడ్ సంలీనమైనందున రూపొందినది

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్

ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్, ది ఇండియన్ రిఫైనరీస్ లిమిటెడ్ సమ్మిళితమైనందున ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఉద్భవించింది. అనుమతించబడిన మూలధనం 75 కోట్ల రూపాయలు. మూలధనం పెట్టుబడుల దృష్ట్యా చూస్తే దేశంలోని పెద్ద కంపెనీలు పదింటిలో ఈ కార్పొరేషన్ ఒకటి కాగలదు.

ఈ కార్పొరేషన్‌లో రెండు డివిజన్లు కలవు-ఒకటి రిఫైనరీస్ డివిజన్, మరొకటి మార్కెటింగ్ డివిజన్. పబ్లిక్ రంగంలోని రిఫైనరీస్ యాజమాన్యాన్ని ది రిఫైనరీస్ డివిజన్ నిర్వహిస్తుంది. పబ్లిక్ రంగంలోని రిఫైనరీస్‌లో జరిగిన ఉత్పత్తులను మాత్రమే గాక, తరిగిన ఉత్పత్తులను శక్తి చేయడానికి విదేశాలనుంచి దిగుమతిచేయబడినవాటి వినిమయాన్ని కూడా మార్కెటింగ్ డివిజన్ నిర్వహించగలదు.

పారిశ్రామికీకరణ, యాంత్రిక మూలధనాన్ని ఉత్పత్తి కార్యక్రమాల పెరుగుదలతోపాటు దేశరక్షణ కార్యక్రమాలుకూడా పెరుగుతున్నందున ఇండియాలో పెట్రోలియం ఉత్పత్తులకు డిమాండు విపరీతంగా పెరుగుతుంది. కాగా, ఈ అవసరాలను తీర్చడానికి ఇండియన్ ఆయిల్ తన వంతును పూర్తిగా తీర్చగలదు.

మార్కెట్‌లో ఏ రకం వస్తువులకు ఎంతెంత వరకు డిమాండు వుండగలదో అ ప్రకారమే వాటిని రిఫైనరీస్ ఉత్పత్తి చేపట్టు కార్పొరేషన్ చూడగలదు.

ఇతోధిక సమన్వయ సాధనద్వారా సామర్థ్యం పెరిగి, పొదుపును సాధించడమే గాక, వినిమయ దార్లకు ఇతోధికంగా సేవ లభించగలదు.

INDIANOIL

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్
మార్కెటింగ్ డివిజన్:
క్లార్క్‌హౌస్, మహాలక్ష్మి, బొంబాయి-34.
రిఫైనరీస్ డివిజన్:
లింక్ హౌస్, మథుర రోడ్, న్యూ ఢిల్లీ.

ఇండియన్ ఆయిల్ ఆర్థికాభ్యున్నతికి ఒక జాతీయ ధర్మకర్తృత్వ సంస్థ

IOC. 4267 TEL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras: 22244 & 21747; Hyd